విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665


గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 226 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 15 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 226 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 15 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# భవిష్యత్‌లో వరద ప్రవాహానికి అడ్డులేకుండా కల్వర్టులు నిర్మిస్తాం



విజయవాడ : నగరంలో వరద నీరు దాదాపు తగ్గిపోయిందని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్లలో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజిన్లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామన్నారు. విజయవాడ నగరంలోని కండ్రిక, బోస్ నగర్, జర్నలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతోపాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకొంటూ వెళ్లారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో వందలాది మంది పారిశుద్ధ్య కార్మికులతో క్లీనింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టు కాలనీలో వరద నీటిని భారీ మోటార్లతో బయటికి పంపింగ్ చేస్తున్న పనులను పరిశీలించారు.వరద నీరు ఉన్న ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ కొన్నిచోట్ల జరగలేదని బాధితులు చెబుతున్నారన్న మంత్రి... అలాంటి చోట్ల మరోసారి చేపట్టాలని అధికారులను అదేశించామన్నారు. వరద నీరు బయటకి వెళ్లేందుకు నున్న రోడ్డు, బైపాస్ రోడ్డు, 100 అడుగుల రోడ్లలో చాలా చోట్ల గండ్లు కొట్టామన్నారు. గండ్లు కొట్టిన చోట తాత్కాలికంగా పైప్ లైన్లు వేయాలని అధికారులకు సూచించామన్నారు. భవిష్యత్తులో రోడ్లపై నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కల్వర్టులు నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

# అలా భయపడే రోజులు ముగిశాయి: జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ



జమ్మూ/శ్రీనగర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. ఆ తరహా పార్టీలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని దెబ్బతీశాయని విమర్శించారు. అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు ముగిశాయని చెప్పారు. అలాగే భాజపా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.లల"ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి.2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదన్న సంగతి మీకు తెలిసిందే. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్తనాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి" అని మోదీ మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు.ఇదిలా ఉంటే.. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

**ప్రధాని మోదీ జన్మదినం.. అజ్‌మేర్ దర్గా ప్రత్యేక కార్యక్రమం**

భారత ప్రధాని నరేంద్రమోదీ మరో మూడు రోజుల్లో తన 74వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని గౌరవార్థం ప్రసిద్ధ అజ్‌మేర్ షరీఫ్ దర్గా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. 4వేల కేజీల శాకాహారాన్ని పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది.దానిలో భాగంగా అన్నం, నెయ్యి, డ్రైఫ్రూట్స్ పదార్థాలను భక్తులు, పేదలకు వడ్డించనున్నారు. "ఆయన జన్మదినం సందర్భంగా దేశంలోని పలు ప్రార్థనామందిరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మేం నాలుగువేల కేజీల శాకాహారాన్ని సిద్ధం చేయనున్నాం. 'సేవా పఖ్వాడా' వేడుకల్లో భాగంగా దీనిని చేపడుతున్నాం" అని దర్గా ప్రతినిధులు వెల్లడించారు. 'సేవా పఖ్వాడా' ప్రచారాన్ని గత ఏడాది ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించారు.ఇక ఈ ఆహారాన్ని 'బిగ్ షాహీ దేగ్'(ఒక పెద్ద పాత్ర)లో సిద్ధం చేయనున్నారు. ఆహార పంపిణీ కోసం దర్గా 550 ఏళ్లుగా సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అలాగే మోదీకోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈ మానవాళి, దేశ సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రార్థిస్తారు. ఇదిలా ఉంటే.. బిగ్ షాహీ దేగ్ లో నాలుగువేల కేజీల ఆహారాన్ని సిద్ధం చేయొచ్చు.

# టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం.. కేసు నమోదు చేసిన పోలీసులు.. ఎందుకంటే?



దిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన కేసు లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు.దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సీఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై దిల్లీలో నిషేధం ఉండటమే ఇందుక్కారణం..!తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత దిల్లీ సివిల్ లైన్స్‌లో సీఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు దిల్లీలోని పలు ప్రాంతాల్లోనూ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

**కేజ్రీవాల్ విడుదల**

దేశ రాజధాని నగరంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు గత సోమవారం దిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే ఏడాది జనవరి 1 వరకు అమలులో ఉండనుంది. ఆన్‌లైన్‌లో విక్రయాలు, డెలివరీలకూ ఈ నిషేధం వర్తిస్తుందని దిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు.మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. కుట్రపై సత్యం విజయం సాధించిందని అన్నారు. దేశాన్ని బలహీన పరుస్తున్న, విభజిస్తున్న శక్తులపై తన పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# ఫొటోల కోసమే మమత నిరసన శిబిరానికి వెళ్లారు: భాజపా




దిల్లీ: కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన కు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వైద్యుల వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెళ్లడంపై భాజపా మండిపడింది.మమత ఫొటోలకు పోజులిచ్చేందుకు, వైద్యుల్లో అనుమానబీజాలు నాటేందుకు నిరసన శిబిరానికి వెళ్లారని భాజపా ఆరోపించింది."సీఎం స్వస్థ భవన్‌కు వెళ్తూ పక్కనే ఉన్న నిరసన శిబిరానికి వెళ్లి 5 నిమిషాలు మాట్లాడారు. ఆమె వారి సమస్యలను పట్టించుకోనేలేరు. వైద్యులు కూడా మమత మాటలను నమ్మట్లేదు. ఆమె చిత్తశుద్ధిలేని వ్యక్తి. అసలు ఈ సమస్యను పరిష్కరించి, మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశమే ఆమెకు లేదు. ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో వైద్యరంగం దెబ్బతింటోంది" అని పశ్చిమ బెంగాల్ భాజపా కో-ఇంఛార్జి అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.హత్యాచార ఘటనను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం 'స్వస్థ భవన్' ఎదుట జూనియర్ వైద్యులు నిరసన చేపట్టారు. శనివారం నిరసన శిబిరానికి మమత వెళ్లారు. ఆమెను చూడగానే 'న్యాయం కావాలి' అంటూ జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు.సీఎం మాట్లాడుతూ "ఎండా, వానల్లోనూ మీరు రోడ్లపై ఆందోళన చేస్తుంటే నేను ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నా. మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనం చేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీ కర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దు చేస్తున్నా. దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని సీబీఐని కోరుతున్నా. మీరు వెంటనే విధుల్లో చేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోం" అని వైద్యులకు సూచించారు. అయితే, తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకు రాజీకొచ్చే ప్రసక్తే లేదని వైద్యులు స్పష్టం చేశారు.

# పిఠాపురం వెళ్లినా పవన్ ను టచ్ చేయని జగన్ - స్ట్రాటజీ ఏంటి?



అమరావతి: ఏపీలో గత వైసీపీ పాలన నుంచి తాజా అసెంబ్లీ ఎన్నికల వరకూ పవన్ కళ్యాణ్ పై సీఎంగా ఉన్న వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేసేవారు. జగన్ విమర్శలు చూసి ఆయన కేబినెట్లోని కాపు మంత్రులు కూడా సీఎంను ప్రసన్నం చేసుకునేందుకు ఆయన కంటే ఎక్కువగా పవన్ పై విమర్శలు గుప్పించేవారు.చివరకు పవన్ ను తిట్టిన మంత్రులంతా ఓటమిపాలయ్యారు. అంతే కాదు గతంలో వైసీపీకి అండగా నిలిచిన కాపు ఓటు బ్యాంకు కూడా పవన్ ప్రభావంతో ఆ పార్టీకి పూర్తిగా దూరమైంది. దీంతో జగన్ కూడా రూటు మార్చినట్లు తెలుస్తోంది.తాజాగా పిఠాపురంలో ఏలేరు వరద ప్రాంతాల పరిశీలనకు వెళ్లిన వైఎస్ జగన్.. స్థానిక ఎమ్మెల్యే అయిన పవన్ కళ్యాణ్ ను విమర్శించే సాహసం చేయలేదు. ఏలేరు వరదలకు చంద్రబాబే కారణమంటూ తీవ్ర విమర్శలు చేసిన జగన్.. పవన్ ను మాత్రం పల్లెత్తుమాట అనలేదు. దీంతో ఎప్పుడూ పవన్ పై దత్తపుత్రుడు, మూడు పెళ్లిళ్లంటూ విరుచుకుపడే జగన్ ఈసారి మాత్రం ఆయన గురించి మాట్లాడేందుకు ఎందుకు ఆసక్తిచూపలేదనే చర్చ జరుగుతోంది.అయితే పవన్ గురించి జగన్ ఒక్క మాట మాత్రం అన్నారు. ఆయన ఆర్టిస్టు కానీ చంద్రబాబు డ్రామా ఆర్టిస్టు అన్నారు. దీంతో జగన్ వ్యూహాత్మకంగానే పవన్ ను ఇగ్నోర్ చేశారా అన్న చర్చ జరుగుతోంది. వాస్తవానికి జగన్ పిఠాపురం వెళ్లారంటే కచ్చితంగా పవన్ ను టార్గెట్ చేస్తారని అంతా భావించారు. జనసేన నేతలు కూడా అందుకు ప్రిపేర్ అయిపోయారు. కానీ జగన్ పవన్ ను తిట్టకుండా కేవలం చంద్రబాబునే టార్గెట్ చేసి వెళ్లిపోవడంతో ఏం చేయాలో తెలియక అవే కౌంటర్లు వేసేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ బరిలోకి దిగడంతో ఆయన్ను టార్గెట్ చేసేందుకు కాపు నేత ముద్రగడ పద్మనాభంతో పాటు ఇతర నేతల్ని కూడా జగన్ ప్రయోగించారు. కానీ అవన్నీ విఫలం కావడంతో పాటు కాపుల్ని టార్గెట్ చేస్తున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఇదే ఎన్నికల్లో వైసీపీని ముంచిందని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈసారి ఏలేరు వరదల పరిశీలన పేరుతో పిఠాపురానికి వచ్చినా పవన్ గురించి మాట్లాడకుండా జాగ్రత్త పడ్డారన్న ప్రచారం జరుగుతోంది.

# చంద్రబాబు కియా కార్ల పరిశ్రమ తెస్తే వైసీపీ తరిమేయాలని చూసింది




అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కృషి వల్లనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందని ఆ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. 2014- 2019 మధ్య కాలంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు కృషి వల్లనే కొరియా నుంచి కియా కార్ల పరిశ్రమ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థాపించారని మంత్రి సవిత గుర్తు చేశారు.చంద్రబాబు సీఎం కాకముందు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లేవానని మంత్రి సవిత గుర్తు చేశారు, అనంతపురం జిల్లాలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి, రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించడంలో భాగంగా చంద్రబాబు కృషి చేశారని, ఆయన వలనే కియా కార్ల పరిశ్రమ ఇక్కడ స్థాపించారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు.కియా కార్ల పరిశ్రమ ఇక్కడ స్థాపించడంతో స్థానిక యువతకి ఉద్యోగాలు వచ్చాయని, అందరూ ఈరోజు సంతోషంగా ఉన్నారని మంత్రి సవిత వివరించారు. కియా కార్ల పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు కావడంతో ముందు ఇక్కడ ఎకరా భూమి రూ. 10 లక్షలు ఉండేదని, ఇప్పుడు ఎకరా భూమి రెండు కోట్ల రూపాయలు అయ్యిందని మంత్రి సవిత గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ కు కియా కార్ల పరిశ్రమ తీసుకు వచ్చారని మంత్రి సవిత అన్నారు.అయితే తరువాత ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఇదే కియా కార్ల పరిశ్రమను ఇక్కడి నుండి పంపించడానికి అనేక ప్రయత్నాలు చేసిందని, వారి ప్రయత్నాలు ఫలించలేదని మంత్రి సవిత అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలో అనేక పాఠశాలలు, కాలేజీలో అభివృద్ధికి కియా ఇండియా కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వివరించారు.వీటితోపాటు కియా రైతులకు పండ్ల మొక్కలను అందజేసి వారు ఆర్థికంగా పైకి రావడానికి కియా ఇండియా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇక్కడ ఉన్న కియా ఇండియా అధికారులు ప్రజలను అన్నిరకాలుగా ఆదుకుని పలు ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలిచారని మంత్రి సవిత వివరించారు. సత్యసాయి జిల్లాలోని పెనుకొండ మండలంలోని దుద్దేబండ గ్రామంలో కియా ఇండియా ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అంగనవాడి కేంద్రాన్ని నిర్మించడానాకి మంత్రి సవిత ఇదే సందర్భంలో భూమి పూజ చేశారు.

# విశాఖలో ఉక్కు కార్మికుల ఆందోళన.. కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్




విశాఖ: కూర్మన్నపాలెం వద్ద విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికులు, నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. విశాఖ ఎంపీ భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. ముడి సరకు కొరతతో ప్లాంట్‌లో మరో ఫర్నేస్ ఆపేస్తున్నారని ఈ సందర్భంగా కార్మికులు ఆరోపించారు. పెట్టుబడుల ఉపసంహరణ దిశగా వారం రోజులుగా దిల్లీలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆ ప్రక్రియను అడ్డుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో కలిపేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కార్మిక సంఘాల నేతలు కోరారు.

# జగన్ ఐదేళ్ల పాలనే ఏపీకి అతిపెద్ద విపత్తు: నాదెండ్ల మనోహర్



అమరావతి: జగన్ ఐదేళ్ల పాలనే ఏపీకి అతిపెద్ద విపత్తు అని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద గత ప్రభుత్వం రూపాయి కూడా చెల్లించలేదన్నారు. 2020 ఖరీఫ్ నుంచి రైతులకు పంట బీమా కూడా ఇవ్వలేదని చెప్పారు. వరద బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అర్థం లేని విమర్శలతో వైకాపా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్న ఆలోచనే జగన్‌కు లేదన్నారు. ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని చెప్పారు. ఎక్కడ కష్టమొచ్చినా జనసేన సైనికులు ముందుంటున్నారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. "ప్రభుత్వ సహాయ కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములు కావచ్చు. నాయకుడు ఎలా ఉండాలో పవన్‌ను చూసి నేర్చుకోండి. ప్రతి పంచాయతీకి రూ.లక్ష చొప్పున విరాళమిచ్చారు. తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున సాయం చేశారు. ఈ వయసులో సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. గండ్లు పూడ్చి వాటర్ సీపేజ్ లేకుండా పనులు జరుగుతున్నాయి. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నాం"అని నాదెండ్ల మనోహర్ చెప్పారు.

# ఎడిటోరియల్

## ఇలా చేయటం సబబేనా!

లేవనెత్తిన సమస్యల తీవ్రతను చాటడం, వాటిని పరిష్కరించుకోవటానికి పట్టువిడుపులు ప్రదర్శించటం, గరిష్ఠంగా సాధించుకోవటం ఏ ఉద్యమానికైనా ఉండాల్సిన మౌలిక లక్షణాలు. పశ్చిమబెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు నెల రోజులకుపైగా సాగిస్తున్న ఉద్యమం ఈ ప్రాథమిక సత్యాన్ని గుర్తించాల్సి వుంది. ఆర్‌జీ కర్ వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రిలో తమ సహచర వైద్యురాలు 36 గంటలు నిర్విరామంగా రోగులకు సేవలందించి సేదతీరిన నిశిరాత్రిలో దుండగులు ఆమెపై అత్యాచారం జరిపి పొట్టనబెట్టుకున్న వైనం వెల్లడయ్యాక జూనియర్ డాక్టర్ల ఆగ్రహం కట్టలుతెంచుకుంది. ఆ ఉద్యమాన్ని తుంచేయడానికి, సాక్ష్యాధారాలు మాయం చేయడానికి గూండాలను ఉసిగొల్పి విధ్వంసం సృష్టించిన తీరు వారిని మరింత రెచ్చగొట్టింది. ఉన్నతాదర్శాలతో ఈరంగంలో అడుగుపెట్టిన యువ వైద్యులను పాలనా నిర్వాహకులు వేధించుకు తినటం, మాఫియా లుగా మారటం, పాలకులు పట్టనట్టు వ్యవహరించటం వాస్తవం. తూట్లు పూడుస్తున్నట్టు కనబడు తూనే తూములు తెరిచిన చందంగా పాలకులు వ్యవహరించిన తీరు దాచేస్తే దాగని సత్యం. జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు ఎటువంటివో, అవి ఎంత ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయో ఇవాళ దేశమంతా తెలిసింది. కొంత హెచ్చుతగ్గులతో ఇంచుమించు ప్రతి రాష్ట్రంలోనూ ఇలాంటి దయనీయ స్థితిలోనే జూనియర్ డాక్టర్లు తమ వృత్తిని కొనసాగించాల్సి వస్తున్నదని కూడా అందరూ గ్రహించారు. ప్రజావైద్యరంగంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అవ్యవస్థ దళారీలనూ పెత్తందార్లనూ సృష్టించిందని, ఆ రంగాన్ని రోగగ్రస్తం చేసిందని జనంగుర్తించారు. దేన్నయినా రాజకీయ కోణంలోనే చూడటం అలవాటైన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీన్నుంచి కూడా అవలీలగా బయటపడగలమని తొలుత భావించారు. పైపై చర్యలతో ఉద్యమాన్ని సద్దుమణగనీయొచ్చని ఆశించారు. పరిస్థితి చేయి దాటుతున్నదనిఆలస్యంగా గ్రహించారు. గురువారం ఉద్యమకారులతో చర్చించడానికి రాష్ట్ర సెక్రటేరియట్‌లోరెండు గంటలకు పైగా వేచిచూసి, వారు వచ్చే అవకాశం లేదని గ్రహించాక రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ప్రజలకోసం రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని కూడా ప్రకటించారు. మొదట్లో సమస్య పరిష్కారానికి సిద్ధపడని ఆమె వైఖరివల్లనే సమస్య జటిలంగా మారిందన్నది వాస్తవం. వైద్య సాయం అందక, ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేకపలువురు మరణించారు. ఈ పాపం నుంచి ఆమె తప్పించుకోలేరు. తన స్వభావానికి భిన్నంగా ఉద్యమం విరమించుకోవాలని ముకుళిత హస్తాలతో ఉద్యమకారులను వేడుకోవటం, వారితో చర్చించటానికి సుదీర్ఘ సమయం వేచిచూడటం ఇది గ్రహించబట్టే. చేతులు కాలాక ఆకులు పట్టు కోవటం లాంటిదే ఇది. అయితే ఉద్యమకారులుగా పట్టువిడుపులు ప్రదర్శించాలని జూనియర్ డాక్టర్లు కూడా గుర్తించాలి. ఉద్యమం విరమించి విధులకు హాజరు కావాలని ఇప్పటికి మూడుసార్లు సర్వోన్నత న్యాయస్థానం కోరింది. అలా చేరితే ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు ఉండబోవని మొన్న పదో తేదీన వారికి చెప్పింది కూడా. జరిగిన దుస్సంఘటనపై దర్యాప్తు జరపాలని, పని పరిస్థితులు మెరుగు పర్చాలని, జూనియర్ డాక్టర్లకు భద్రత కల్పించాలని, పని గంటల భారాన్ని తగ్గించాలని మొదట్లో కోరారు. ఇప్పుడు సీబీఐ దర్యాప్తు చురుగ్గా సాగుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను, మరికొందరిని తొలగించారు. పలువురిని అరెస్టు చేశారు. జూనియర్ డాక్టర్లు లేవ నెత్తిన మౌలిక సదుపాయాల కల్పనకు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కానీ ఉద్యమకారుల డిమాండ్లు పెరుగుతూ పోతున్నాయి. వైద్యరంగ ప్రక్షాళన కోసం వైద్య విద్యా డైరెక్టర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి, నగర పోలీస్ కమిషనర్ రాజీనామా చేయాలని తాజాగా వారు కోరుతున్నారు. అంతే కాదు... తమతో మమత జరపదల్చుకున్న చర్చలను చానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేయాలనిడిమాండ్ చేశారు. అందుకు ఒప్పలేదన్న కారణంతో గురువారం చర్చలను బహిష్కరించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టే తన కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నప్పుడు చర్చలు ప్రజలందరూ చూసేలా జరగటంలో తప్పేముందన్నది వారి ప్రశ్న. వినటానికి సబబే అనిపించవచ్చు. కానీ మమత అంటున్నట్టు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు సాగుతోంది. దానిపై బహిరంగ చర్చ మంచిదేనా? దుండగుల దాడిలో బలైపోయిన యువ వైద్యురాలి కుటుంబసభ్యుల గోప్యత ఏం కావాలి? ఉద్యమకారులు రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి, ప్రధానికి లేఖలు రాశారు. కానీ ఇప్పటికే తీసుకున్న చర్యలకు మించి వారేం ఆశిస్తున్నారనుకోవాలి? నిరుపేద వర్గాలకు చెందిన వృద్ధులు, గర్భిణులు, దీర్ఘవ్యాధులతో బాధపడేవారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు లభించక తల్లడిల్లుతున్నారు. దాదాపు 25 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారని మీడియా కథనాలు చెబుతున్నాయి. 8,000 మంది జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా వైద్య సేవలు అందించలేమని సర్కారీ ఆస్పత్రులు చేతులెత్తేయటం వల్ల అంతంతమాత్రంగా బతుకీడుస్తున్నవారు సైతం రోగాలబారిన పడిన తమ ఆప్తుల్ని రక్షించుకోవటానికి అప్పులుచేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అందుకే జూనియర్ డాక్టర్లు తమ బాధ్యత గుర్తెరగాలి. పాలకులపై తమకున్న ఆగ్రహం దారితప్పి సామాన్యులను కాటేస్తున్న వైనాన్ని గమనించాలి. తమ డిమాండ్లకు సమాజం నుంచి సానుకూలత, సానుభూతి వ్యక్తమవుతున్న తరుణంలోనే విధుల్లో చేరాలి. తెగేదాకా లాగటం మంచిది కాదని తెలుసుకోవాలి.

# అన్నదాతలు అధైర్య పడవద్దు...సాగునీటిని విడుదల చేస్తా

- కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే ఏలూరి భరోసా
- కాలువకు గండ్లను యుద్ద ప్రాతిపదికన పూడ్చి వేస్తున్నాం: చివరి భూమి వరకు నీరు అందిస్తాం...



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 14 : కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతాంగం అధైర్య పడవద్దని పంటలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కొమ్మమూరు కాలువ ఆయకట్టు అన్నదాతలు సాగునీరు రావడంలేదని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, అధికారులతో మాట్లాడి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన శనివారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి ఈ, ఏఈలతో మాట్లాడారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వరదల కారణంగా కొమ్మమూరు కాలవపై బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 17 చోట్ల పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి భూములకు సైతం సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గత ఐదేళ్లు కాలవలు మరమత్తులకు నోచుకోకపోవడం వల్ల వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయన్నారు. గతంలో వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయారని ఏ ఒక్క రైతుకు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన కాలవ మరమత్తులు చేపడుతున్నట్లు వివరించారు. చివర భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో కాలువకు1500 క్యూసెక్కుల నీరు విడుదల విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు, ఎరువులు, అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఆనందంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

# కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం ( చీరాల ) సెప్టెంబర్ 14 : కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వినాయక విగ్రహాల ఊరేగింపులో ఆవాంఛనీయ ఘటనల తలెత్తడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు శనివారం వినాయక విగ్రహాల కమిటీల సభ్యులతో పీస్ మీటింగ్ నిర్వహించినారు. పీస్ కమిటీ మీటింగ్ లో వినాయక విగ్రహాల ఊరేగింపులలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు వ్యవహరించవలసిన తీరును గురించి, ఏవైనా ఘటనలు చోటు చేసుకుంటే పోలీస్ శాఖ తీసుకొనే చర్యల గురించి పోలీసు అధికారులు వివరించారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమర్జనం కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. గతంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న (లేదా) ప్రస్తుతం ఏమైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్న విగ్రహాల యొక్క జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆ జాబితాలో ఉన్న విగ్రహ కమిటీ సభ్యులతో సంబంధిత పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగే ఊరేగింపులలో కానీ నిమర్జనం చేసే ప్రదేశంలో కానీ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏవైనా విగ్రహాల వద్ద ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంటే కమిటీ సభ్యులు ముందుగానే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదన్నారు. మద్యం సేవించిన వ్యక్తులను, చిన్నపిల్లలను, మహిళలను విగ్రహ ఊరేగింపు వాహనంలో నిమర్జనం ప్రదేశానికి తీసుకొని రావద్దన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలకు ఊపక్రమించవలసి వస్తుందన్నారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల ఊరేగింపు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.

# ఆటో నుంచి కింద పడి బాలుడు దుర్మరణం



రాయల్ జర్నలిజం తంబళ్లపల్లి సెప్టెంబర్ 14: ఆర్ఎన్ తాండాకు చెందిన మహేష్ నాయక్ కొడుకు అక్షయ(10) పుంగనూరులో చదువుతున్నాడు. పండుగకు వచ్చిన కొడుకును స్కూల్లో వదిలేందుకు ఆటోలో వెళుతుండగా, ఆటో నడుపుతున్న తండ్రి పక్కనే కూర్చొన్నాడు. దాదంవారిపల్లె వద్ద గుంతలరోడ్డులో వెళ్లడంతో కింద పడి బాలుడు మృతి చెందినట్లు తెలిపారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 14, రాయల్ జర్నలిజం: లక్కిరెడ్డిపల్లి లో మూడు రోడ్ల కూడలి నందు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని ఉత్సవ విగ్రహం వద్ద పసుపులేటి రమణ(గురుస్వామి) ఆధ్వర్యంలో 8 వ రోజు గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది పైగా భక్తులు అన్న ప్రసాదల ను స్వీకరించారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ప్రతిరోజు కూడా భక్తులు ముందుకు వచ్చి అన్నదానం చేయడం గొప్ప విషయమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి రమణ,టైపిస్ట్ రమణ,దివ్యతేజ, సుధాకర్, రెడ్డి కుమార్, ఏడుకొండలు, మనోజ్,సురేష్,శ్రీకాంత్,ప్రేమ్,కిషోర్, మరియు మిత్రబృందం పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ కోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు

## ఉదయం నుంచి రాత్రి వరకు త్రాగునీటికి ఇబ్బందులు

చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్,14: చెన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6. 15 వరకు పూర్తిగా విద్యుత్ అధికారులు విద్యుత్ నిలిపివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వచ్చారు. ఎండలు విపరీతంగా రాయడంతో పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఇళ్లల్లో ప్రజలు ఇబ్బందులు పడక తప్పలేదు. త్రాగునీరు లేక ప్రజలు అనేది ఇబ్బందులు పడ్డారు. రాత్రి 8 గంటల వరకు కూడా చెన్నూరులో పలు ప్రాంతాల్లో త్రాగు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. త్రాగునీటి కోసం బిందెలు తీసుకొని మినరల్ వాటర్ కోసం పలువురు పాయింట్ల వద్దకు చేరుకున్నారు. చెన్నూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ అందుకు విరుద్ధంగా సాయంత్రం 6. 15 వరకు విద్యుత్తు ఇవ్వలేదు దీంతో పలువురు ప్రజలు సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లి చెప్పినప్పటికీ విద్యుత్ పునర్దించలేదు. రిపేర్లు విద్యుత్ తీగలు సరి చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఏదేమైనాప్పటికీ శనివారం చెన్నూరులో విద్యుత్ ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలిచిపోవడంతో ప్రజల పడ్డ ఇబ్బందులు వర్ణ నా తీతం.

# ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది



రాయల్ జర్నలిజం( రాయచోటి) సెప్టెంబర్ 14: దుర్మార్గుడు జగన్ బడి నుండి గుడి వరకు అన్నిటిని తాకట్టు పెట్టి. కల్కి సినిమా విలన్ మాదిరి సహజ వనరులను దోచుకున్నాడు అని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు . శనివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రజల చిన్నచిన్న సమస్యలు పరిష్కారానికి గత పాలకులకు సంవత్సరాలు పట్టేది. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు . వైసీపీ హయాంలో ప్రజలకు సరిగా ఏ విషయంలోనూ పట్టించుకోలేదన్నారు చిన్నచిన్న కారణాలతో, ప్రజలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలను పరిష్కరించేందుకు గత పాలకులకు తీరిక లేకుండా పోయింది. డ్రైన్లలో సిల్ట్ తొలగించడంతో వర్షాలు వచ్చినవిజయవాడలో రోడ్లపై నీరు నిలవకుండా. కాలువల్లో తూడు,కాడ తొలగించడంతో వరదలు వచ్చిన వేలాది ఎకరాలు మునగకుండా చర్యలు చంద్రబాబు నాయుడు గారు తీసుకోవడం జరిగిందని తెలిపారు దుర్మార్గుడు జగన్ బడి నుంచి గుడివరకు అన్ని తాకట్టు పెట్టి రాబోవు 15ఏళ్లలో వచ్చే ఆదాయంపై కూడా అప్పు చేశారు. కల్కి సినిమా విలన్ మాదిరి రాష్ట్రంలోని సహజ వనరులన్నీ వైకాపా నేతలు దోచుకున్నారు. ప్రధాని మోడీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అద్భుత పాలనను రాష్ట్ర ప్రజలకు,అందిస్తున్నారు. ఒక్కసారిగా అద్భుతాలు చెయ్యలేమని.. రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో రాష్ట్ర ప్రజలు చూస్తారు. ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చంద్రబాబు నాయుడు గారు తీసుకుంటున్నారని తెలిపారు ఇచ్చిన మాట మేరకు 100రోజుల్లోనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఏకైకనాయకుడు చంద్రబాబు నాయుడు గా రే అని చెప్పారు. రాబోవు 4ఏళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. అని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంజద్ అలీ ఖాన్ చిన్న మండెం మండల నాయకుడు రాజు నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం చీరల పంపిణీ



(చెన్నూరు ), రాయల్ జర్నలిజం,సెప్టెంబరు,14,ఇటీవల మోడమేరు నదివిజయవాడలో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన బాదిత కుటుంబాలను ఆదుకోవడంలో తమ వంతు సహాయంగా విజయవాడ రాజీవ్ నగర్ లో వరద బాధితులకు చీరలు పంపిణీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని కొక్కరాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సి. హేమలత విజయవాడ లో రాజీవ్ నగర్ వరద బాధితులకు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమని ఆమె ఇలాంటి సహాయ సహకారాలు అందించడం హర్షించేదగ్గ విషయమని ఆయన అన్నారు. ప్రార్థించే పెదవులు కన్నా, సాయం చేసే చేతులు మిన్న అనే విధంగా హేమలత వరద బాధితులను తమ వంతు బాధ్యతగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు కేవలం పాఠశాలలోనే కాకుండా పాఠశాల బయట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన హేమలత చేసిన సహాయాన్ని కొనియాడారు.

# ఘనంగా గణేశ మహోత్సవాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 14 : వినాయక చవితి సందర్భంగా బాపట్ల పట్టణం 17వ వార్డు అర్బర్ పేటలో మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉన్న సచివాలయం దగ్గర ఉన్నటువంటి మాలక్షమ్మ చెట్టు వద్ద మాసా కళ్యాణ్ చక్రవర్తి పర్యవేక్షణలో లక్ష్మీ అమ్మవారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 15 అడుగుల వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకుని మండపం వద్ద గత 8 రోజులపాటు నియమ నిష్ఠలు, భక్తి శ్రద్ధలతో వినాయకునికి అంగరంగం వైభవంగా పూజలు నిర్వహించారు. పూజల అనంతరం సాయంత్రం పూట భక్తులతో కలిసి భజన కార్యక్రమాలు, కోలాటాల, ఆటపాటలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఎనిమిది రోజులు పూజ ముగించిన అనంతరం వినాయకుని మండపం వద్ద సుమారు 1500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాసా కళ్యాణ్ చక్రవర్తి తో పాటు లక్ష్మీ అమ్మవారు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల పాటు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన0దుకు పూర్తి సహకారం అందించిన మాసా కళ్యాణ్ చక్రవర్తి ని కళ్యాణ్ చక్రవర్తిని షాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కర్లపాలెం పోలీస్ స్టేషన్ ,సమ్మెట్టవారిపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించిన అడిషనల్ ఎస్పీ

## ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 14 : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమ్మెట్టవారిపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. గ్రామస్తులతో సమావేశమై



స్థానికంగా ఉన్న సమస్యల గురించి, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు వారి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తత వ్యవహరించాలి అనే విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించినారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఊరేగింపులలో, నిమజ్జనం చేసే సమయంలో తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలన్నారు. అడిషనల్ ఎస్పీ తో పాటు బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర పాల్గొన్నారు. బాపట్ల డిఎస్పి జి. రామాంజనేయులు పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతలపాడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్టూరు సిఐ శ్రీనివాసరావు, పర్చూరు ఎస్సై మాల్యాద్రి లు పాల్గొన్నారు.

# ఘనంగా వారం రోజులుగా పూజలు అందుకుంటున్న బొజ్జ గణపయ్యలు



రామసముద్రంసెప్టెంబర్ 14 రాయల్ జర్నలిజం: మండల కేంద్రంలో గత వారం రోజులు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణపతులకు రోజు విశేష పూజలు అందుతున్నాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలు చేస్తున్నారు.అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏ ఎస్ కాలనీ యూత్ అసోసియేషన్ వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎగువ హరిజనవాడలో 18 అడుగుల బొజ్జ గణపయ్యనుఏర్పాటు చేసి ప్రతిరోజు పూజలు చేస్తున్నారు. ప్రతిరోజు స్వామి వారిని దర్శించుకొని భక్తులు తరిస్తున్నారు.

# వైభవంగా లక్ష్మీ గణపతి దీపోత్సవం

రామసముద్రం,మండపేట : మండపేట బస్ స్టాండులో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన దీపాలంకరణ వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త వేగుళ్ళ మాధవి బాబు సతీమణి వేగుళ్ళ రేణుక చౌదరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. లక్ష్మీ గణపతి కి పూజలు నిర్వహించారు. అనంతరం కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన దీపాలంకరణను ప్రారంభించారు. సరస్వతి దేవి, లక్ష్మీదేవి, నటరాజు, అయ్యప్ప స్వామి, ఓంకారం, స్వస్తిక్, నెమలి, శివుని, శంకు చక్ర నామాలు వంటి చిత్రాలను వివిధ రకాల రంగులతో అందంగా రూపొందించారు. వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేశారు. వాటి మధ్యలో ఏర్పాటు చేసిన రాధాకృష్ణుల విగ్రహాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ పూలమాలలు వేశారు. పారిశ్రామిక వేత్త వేగుళ్ల అజయ్ బాబు, కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, శెట్టి కళ్యాణి, పిల్లి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ పెంకే గంగాధర్, చెల్లే వీరబాబు, పాలచర్ల లీలాకృష్ణలు స్వామివారికి పూజలు నిర్వహించారు. పుంగనూరు ఆవులకు మహిళలు పసుపు కుంకుమలతో పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు అయినవిల్లి రాజేష్, అయినవిల్లి నరేష్, సాధనాల శివ భగవాన్, పిల్లా విజయ్, బిళ్ళకుర్తి అంజి బాబు, అయినవిల్లి ఆదినారాయణ, కాయల సతీష్ గౌడ్, కాయల చంద్రశేఖర్, కాయల సాయిబాబు, కాయల రాము, కాయల రమేష్, నున్న అంజిబాబు, రావూరి ప్రసాద్, రేలంగి రమేష్, పిల్లా వీరబాబు, జీ ఆర్ సీ మోహన్, అయినవిల్లి మణి,కాయల పద్మసుధ, మహాలక్ష్మి, భారతి, జ్యోతి పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా చేసేందుకు గట్టి చర్యలు చేపడతాం

## ఎన్డీఏ కూటమి ద్వారా రాష్ట్ర ప్రజలకు సమస్యల ను పరిష్కారం చేస్తాం

## రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ధర్మవరం, సెప్టెంబర్ 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రమాదరహిత రాష్ట్రంగా మార్చేందుకు తప్పనిసరిగా గట్టి చర్యలు చేపడతామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రివర్యులు పత్రిక సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులుమాట్లాడుతూ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలిఘాట్ లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని 8 మృతి చెందడం 33 మందికి గాయపడడం పై వారు స్పందిస్తూ ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గంలో అధికంగా ప్రమాదాలు జరిగే చోటును గుర్తించి ఒక ప్రత్యేకమైన చర్యల ద్వారా ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలిపారు. నేడు ఆర్టీసీ ఎంతో కుదేలుకు గురైందని, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసిన కార్మికులు ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ కూడా తీర్చలేకపోయారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 1400 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని ప్రస్తుతం 600 బస్సులు నడుపుతున్నామని, మిగిలినవి త్వరలో నడుపుతామని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారా నడపడం జరుగుతుందని, చేతివృత్తులు తదితర వృత్తుల వారిని కి ఉ పాధి కల్పన కల్పిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న అన్న క్యాంటీన్ ని ఇప్పటికే నూరు కేంద్రాలలో ప్రారంభించామని, మరికొన్ని కేంద్రాలను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం లేకుండా ఎన్డీఏ ప్రభుత్వం పై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని. ఐదు సంవత్సరాలలో చేయని ప్రజా సమస్యల పరిష్కారాన్ని మూడు నెలలలో ఇప్పటికే పెన్షన్ రూపంలో మాట నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సర్వీసును తప్పకుండా ప్రవేశపెడతామని తెలిపారు. తదుపరి విజయవాడలో ఇటీవల వరదలతో దాదాపు 3 లక్షల మంది ఆశ్రయము లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారికి ప్రభుత్వం కూడా అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ,ఉన్నతాధికారులు కూడా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో తాము ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను తప్పకుండా పరిష్కరించి అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువులు మాట దేవుడు ఎరుగు

## గిరిజనులతో విద్యకు బదులు వెట్టిచాకిరి చేయిస్తున్న అంబేద్కర్ మినీ గురుకులం



రాయల్ జర్నలిజం రైల్వే కోడూరు, సెప్టెంబర్ 14: కోడూరు నియోజకవర్గంలోని మినీ గురుకులం కొన్ని నెలలుగా వంట మనుషులు లేకపోవడంతో పాఠశాలలోని విద్యార్థులను వంట,పని మనుషులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఉపాధ్యాయులు. ఎంతో కష్టపడి కూలి నాలి చేసి గిరిజనులైన ఆడపిల్లలను కొద్దో గొప్ప అయినా చదివిద్దామనే ఉద్దేశంతో, ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ ప్రతిరోజు కూలికి వెళుతూ తన పిల్లలు ఆ కష్టం పడకూడదని ఎక్కడెక్కడ నుంచో ఎస్టి బాలికలను పాఠశాలలో చేర్పించి మా పాప చదువుకుంటుంది అని వారి పని వారు చేసుకుంటుంటే,పాఠశాల వార్డెన్ మాత్రం వారిని వంట మనుషులుగా, పని మనుషులుగా తీర్చిదిద్దు ఉన్నా కూడా, పట్టించుకోని అధికారులు, వారం,వారం విసిటింగ్ అని, ఎస్టీ బాలికల అభ్యున్నతికి, వారి అభివృద్ధికి తోడ్పడుతున్నామని ప్రగల్భాల్ పలుకుతూ చాలామంది అధికారులు పండగలకి, కొన్ని స్పెషల్ డేస్ కి అక్కడే సెలబ్రేట్ చేస్తూ ఉంటారు. అయితే అవన్నీ కూడా వారి అభివృద్ధికి కాదు కదా వారు మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వట్లేదు. ఎవరైనా బయటికి చెబితే ప్రాణాలు తీస్తామని, ఎవరైతే బయటికి తెలియజేస్తారో వారిని స్కూల్ నుంచి పంపించి వేస్తామని, మేము చెప్పింది వేదం అని, పిల్లలని బానిసలుగా చేసి విద్యా బోధన చేయకుండా,పని భారం ఎక్కువ చూపించి పిల్లలను దేనికి పనికి రాకుండా చేస్తూ వారి భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఇది ఇప్పుడు కొత్తగా జరగడంలేదని, ఇదివరకే ఈ పాఠశాల మీద చాలా అభియోగాలు ఉన్నాయని, అధికారులను డబ్బుతో, మత్తు పెడుతూ వస్తున్నారని,గత శుక్రవారం వీఆర్వో తో కలిసి స్కూల్లో సందర్శించిన విలేకరులకు విస్తుపోయే నిజాలు తెలియడంతో పాటు స్కూలు హెచ్ఎం లేకపోవడంతో ఇన్చార్జి హెచ్ఎం ను వివరణ అడగా తప్పు జరిగిందండి ఇంకెప్పుడు ఇలా జరగకుండా చూస్తాం, ఈ విషయం పేపర్లో రాకుండా చూడాలని బ్రతిమలాడం కొస మెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల వార్డెన్ నుంచి పిల్లలను కాపాడి,త్వరితగతిన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని దీనికి బాధ్యులైన ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేయడమే కాకుండా తగిన శిక్ష వేయాలని, ఇటువంటివి ఇంకెప్పుడు తిరిగి మళ్లీ జరగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ముక్కా చొరవతో మాధవరం పోడులో నూతన ఫోల్లు, విద్యుత్ తీగలు



రాయల్ జర్నలిజం రైల్వేకోడూరు సెప్టెంబర్ 14: రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మాధవరం పోడు గ్రామంలో దశాబ్దాల తరబడి మార్చవలసిన విద్యుత్ ఫోల్లు,కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను గ్రామస్తుల అభ్యర్థన మేరకు చూసిన ముక్కా రూపానంద రెడ్డి వాటిని చూసి చెలించి, ఎక్కడైతే ప్రమాదకరంగా ఉన్నాయో అక్కడ నూతనంగా ఫోల్లు ఏర్పాటు చేయమని, కొత్త విద్యుత్ తీగలు లాగమని చెప్పడంతో స్పందించిన విద్యుత్ అధికారులు గ్రామంలోని ప్రమాదకరంగా ఉన్న చోట హుటాహుటిన విద్యుత్ పనులు ప్రారంభించిన ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు, మా గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో రూపానంద రెడ్డి ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లోనే నడుస్తున్నారని మాధవరం పోడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వినాయక సెలవిక అందరిని చల్లగా చూడు స్వామి

## వైభవంగా దిగవ హరిజనవాడ గణపతి నిమజ్జనం

## చెక్ పోస్ట్ కూడలిలో యువకులు వసంత లాడుతూ డాన్సులు చేస్తూ సంబరాలు




రామసముద్రం సెప్టెంబర్ 14 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలో కొనసాగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలు శనివారం దిగవ హరిజనవాడలో గత ఏడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం జరిగింది.దిగవ హరిజనవాడకు చెందిన యువత, పెద్దలు చిన్నలు సైతం రంగులు చల్లుకుంటూ పురవీధులలో స్వామివారిని ఊరేగిస్తూ డీజే పాటలకు వాడుతూ పాడుతూ వసంతాల చల్లుతూ స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.మహిళలు స్వామివారికి ఇంటి అంత కర్పూర హారతులు పట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెక్ పోస్ట్ కూడలిలో భారీ సంఖ్యలో వసంతాల చల్లుకుంటూ నూట ఒక కొబ్బరికాయని స్వామివారికి సమర్పించారు. నిమజ్జనోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎస్ఐ వెంకటసుబ్బయ్య పోలీసులు ఎలాంటి అవార్చనయ సంఘటనలో చోటు చేసుకోకుండా ట్రాఫిక్ నియంత్రించారు. ఈ కార్యక్రమంలో దిగవ హరిజనవాడ పెద్దలు యువత చెల్లెలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సేవలతో యూనివర్సల్ ఆసుపత్రి



రాయల్ జర్నలిజం ,రాజమహేంద్రవరం : ఆధునిక వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. నిష్ణాతులైన వైద్యులు, ప్రపంచ స్థాయి సాంకేతిక సంపత్తితో తీర్చిదిద్దిన యూనివర్సల్ హాస్పిటల్స్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ తో కలసి ఆయన ప్రారంభించారు. స్థానిక దానవాయిపేట మెయిన్ రోడ్డులో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బి. బలరామకృష్ణ, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ది ఆర్యాపురం కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక హాస్పిటల్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోం దని తెలిపారు. రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని వెల్లడించారు. అనంతరం, మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం పెద్ద పెద్ద నగరాల్లోని ఆసుపత్రులకు తరలి వెళ్లాల్సిన అవసరం లేకుండా, అత్యంత ఆధునికంగా యూనివర్సల్ హాస్పిటల్స్ ను ప్రారంభించడం ఈ పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు చేస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. యూనివర్సల్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆరుమిల్లి రాజేంద్రబాబు మాట్లాడుతూ, అత్యంత అనుభజ్ఞులైన వైద్య నిపుణులు, అంతర్జాతీయ స్థాయి సాంకేతికత సంపత్తితో యూనివర్సల్ హాస్పిటల్స్ సేవలందిస్తుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలనే లక్ష్యంతో, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'నీ ప్లస్' అగ్మెంటెడ్ రియాలిటీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ టెక్నాలజీ ద్వారా మోకీలు మార్పిడి, తుంటి మార్పిడి, విరిగిన ఎముకలకు శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, కీళ్ల నొప్పులకు చికిత్సలు, మెడ, వెన్నునొప్పులకు చికిత్సలను అత్యాధునిక విధానంలో నిర్వహించవచ్చని అన్నారు. నీ ప్లస్ ద్వారా మోకీలు మార్పిడి చికిత్సలను అత్యంత కచ్చితత్వంతో సులువుగా చేయవచ్చని, ఈ విధానంలో అతి తక్కువ కోతతో సర్జరీ చేయడం వల్ల పేషెంట్ త్వరగా కోలుకోగలుగుతారని తెలిపారు. యూనివర్సల్ హాస్పిటల్స్ నందు, డాక్టర్ ప్రశాంతి కోనేరు నేతృత్వంలో చిన్నపిల్లలు, నవజాత శిశు విభాగం, డాక్టర్ ఆరుమిల్లి కృష్ణ ఫణీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో చర్మ సంరక్షణ, సౌందర్య చికిత్సా విభాగం, డాక్టర్ స్ఫూర్తి కొల్లూరి సారథ్యంలో క్యాన్సర్ వ్యాధి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. తమ హాస్పిటల్స్ నందు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాజేంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరుమిల్లి ప్రసాద్ చౌదరి, డాక్టర్ ఆరుమిల్లి సీతారత్నం, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



రామసముద్రం సెప్టెంబర్ 14 రాయల్ జర్నలిజం: మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం.ఆలాగే చెంబకూరు రోడ్డులోని శనేశ్వర స్వామి ఆలయంస్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగింది.

# ఆక్రమణలను నిలిపివేత



రాయల్ జర్నలిజం, సంబేపల్లి సెప్టెంబర్ 14:–అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ గంగ హొటల్ నందు హైవే రోడ్డుకు ఉన్నటువంటి భూమిని గత ప్రభుత్వంలో సర్వే నెంబర్1254,1255,1256,1257 లో ఉండేటటువంటి భూమి 40 నుంచి50 ఎకరాల భూమిని ఆక్రమించారు రాష్ట్ర రవాణా శాఖ మరియు యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్డిఓ రంగస్వామి ఎమ్మార్వో ప్రభుత్వ భూమిని స్వాధీనపరిచి ప్రభుత్వ కార్యాలయాలకు మరియు పేద ప్రజలకు ఇవ్వాలని చెప్పారు కానీ మంత్రి మాటలు పెడచెవులు పెట్టి ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా చెట్లు నాటే ప్రయత్నం చేశారు. అది చూసిన టిడిపి కార్యకర్తలు పేద ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ ఘటన తెలుసుకున్న సీఐ వరప్రసాద్ రావు మరియు సంబేపల్లి ఎస్సై, ఎమ్మార్వో ,మండల సిబ్బంది నిలిపివేశారు.

# జగన్‌పై బాలయ్య మార్క్ పంచ్ డైలాగ్స్

అమరావతి : ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, దానివల్ల సంభవించిన వరదల వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను అల్లకల్లోలానికి గురయ్యాయి. దారుణంగా దెబ్బతిన్నాయి.పలు ప్రాంతాలు నీట మునిగాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా ఉండట్లేదు. నదులు, చెరువులు ఏకం అయ్యాయి. జనావాసాలన్నీ జలమయం అయ్యాయి.అదే తరహా పరిస్థితులు అటు కాకినాడ జిల్లాలోనూ ఏర్పడ్డాయి. జిల్లాలోని ఏలేరు ఉప్పొంగింది. వరద తాకిడికి గురైంది. దీని ప్రభావంతో పిఠాపురం నియోజకవర్గంలోని అనేక గ్రామాలు నీట మునిగాయి. వేలాది హెక్టార్లల్లో చేతికి అందిన పంట నీటిపాలయింది. ఏలేరు రిజర్వాయర్ ఇన్‌ఫ్లో కూడా ఏ మాత్రం తగ్గట్లేదు.ఏలేరు ఉధృతి వల్ల జిల్లా వ్యాప్తంగా 75,000 ఎకరాల మేర వరి, ఇతర పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. దీనివల్ల 41,000 మంది రైతులకు నష్టపోయినట్లు గుర్తించారు. పంట నష్టం భారీగా ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి.ఈ పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిఠాపురంలో పర్యటించారు. ఏలేరు వరద ఉద్ధృతికి గురైన గ్రామాలకు వెళ్లారు. అక్కడి రైతులతో మాట్లాడారు. వరద బాధితులను పరామర్శించారు. తామున్నామనే భరోసా ఇచ్చారు జగన్.తమ ప్రభుత్వం ఉండి ఉంటే, రైతుకు పెట్టుబడి కింద 13,500 రూపాయలు, ఎకరాకు 7,000 రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చేదని జగన్ వ్యాఖ్యానించారు. ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్నీ తమ ప్రభుత్వమే పూర్తిగా కట్టి ఉండేదని, దీనివల్ల 24,000 నుంచి 29,000 వేల రూపాయల వరకు బీమా పరిహారం కూడా లభించేదని పేర్కొన్నారు.దీనితోపాటు సున్నా వడ్డీ కింద దాదాపు 4,000 రూపాయలను కలుపుకొంటే రైతులకు ప్రతి ఎకరాకు దాదాపు 40,000 నుంచి 45,000 రూపాయల వరకు సహాయం అంది ఉండేదని అన్నారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం 30.85 లక్షల రైతులకు 3,411 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ మాత్రమే ఇచ్చాడని, అది కూడా రైతులు వారే ప్రీమియం కట్టారని విమర్శించారు.అదే తమ ప్రభుత్వ హయాంలో 2019- 24 మధ్య కాలంలో 54.55 లక్షల మంది రైతులకు 7,802 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ వచ్చిందని జగన్ గుర్తు చేశారు. అది కూడా ప్రభుత్వమే పూర్తి ప్రీమియం మొత్తాన్ని చెల్లించిందని అన్నారు. చంద్రబాబు పెట్టిన 715 కోట్ల రూపాయల బకాయిలు కూడా తమ ప్రభుత్వం కట్టిందని చెప్పారు.జగన్ చేసిన ఈ విమర్శలను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తిప్పికొట్టారు. ఎదురుదాడికి దిగారు. బహిరంగ సవాల్ విసిరారు. టైమ్ నువ్వు చెప్పినా సరే, నన్ను చెప్పమన్నా సరే, ప్లేస్ నువ్వు చెప్పినా సరే, నన్ను చెప్పమన్నా సరే..అంటూ పంచ్ డైలాగ్స్ సంధించారు.రాష్ట్రంలో ఏ గ్రామానికైనా వెళ్దామని, తమ హయాంలో ఈ- పంట జరగలేదని నిరూపించాలని సవాల్ చేశారు. ఇప్పటికే 85 శాతం ఇ క్రాప్ పూర్తి కావస్తోందని, ఈ నెలాఖరు నాటికి నూరు శాతం పూర్తి చేసి ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీ నిర్వహించి రైతులందరికీ న్యాయం చేస్తామని అన్నారు.రైతు సాగు చేస్తోన్న ప్రతి వ్యవసాయ భూమిని ఈ- పంటలో నమోదు చేస్తామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. జగన్ పాలనలో ఒక్క సీజన్‌కు క్రాప్ ఇన్సూరెన్స్ చేయకుండా రైతులను ఇబ్బందులు పెట్టిన జగన్‌కు మాట్లాడే హక్కు లేదని అన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను రెడ్ కార్పెట్ వేయించుకుని దూరం నుంచి చూసి వెళ్లిన జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని అన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు అలర్ట్.. యూపీఎస్సీ మెయిన్స్ 2024 అడ్మిట్‌కార్డులు వచ్చేసాయ్..!



అమరావతి : సివిల్స్ పరీక్షలు రాసే అభ్యర్థులకు అలర్ట్.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా సివిల్స్ మెయిన్స్ అడ్మిట్ కార్డు 2024లను విడుదల చేసింది. ఈ పరీక్షలకు హాజం౯య్యే అభ్యర్థులు సివిల్స్ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి upsc.gov.in తమ అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేయగలరు.అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్?సైట్?, upsconline.nic.in సంప్రదించగలరు. సివిల్స్ మెయిన్స్ అడ్మిట్‌కార్డులు సెప్టెంబర్ 29 వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్? పరీక్షలు సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు.యూపీఎస్సీ 1056 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటికి దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 14వ తేదిన ప్రారంభమయ్యి, మార్చి 5వ తేదిన ముగిసింది. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 16, 2024 న నిర్వహించారు. వీటి ఫలితాలను జూలై 1, 2024 విడుదల చేశారు. ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను మాత్రమే మెయిన్స్? పరీక్షకు అర్హత సాధిస్తారు. సివిల్ సర్వీసెస్ మెయిన్స్? ఎగ్జామినేషన్?లో రాత పరీక్ష, ఇంటర్వ్యూ/ పర్సనాలిటీ టెస్టులు నిర్వహిస్తారు. రాత పరీక్షలో తొమ్మిది సంప్రదాయ వ్యాస పత్రాలు ఉంటాయి. వీటిలో రెండు అర్హత పరీక్షలు.. వివిధ సర్వీసులు, పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తారు.

**మెయిన్స్ అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం..**

అభ్యర్థులు ముందుగా యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను upsc.gov.in సంప్రదించాల్సి ఉంటుంది. అనంతరం

హోమ్ పేజీలో అందుబాటులో ఉన్న యూపీఎస్సీ మెయిన్స్ అడ్మిట్ కార్డ్ 2024 లింక్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది.

ఆ తర్వాత అభ్యర్థులు తమ లాగిన్ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంటనే ఓ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.

అక్కడ సబ్‌మిట్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేస్తే అడ్మిట్‌కార్డు డిస్‌ప్లే అవుతుంది.


అడ్మిట్ కార్డు చెక్ చేసుకుని మీ భవిష్యత్తు అవసరాల కోసం డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# యాక్సిస్ బ్యాంక్ కస్టమర్లకు షాక్-ఇతరుల ఖాతాల్లోకి యాక్సెస్..?




అమరావతి :యాక్సిస్ బ్యాంక్ ఖాతాదారులకు భారీ షాక్ లాంటి వార్త అందుతోంది. యాక్సిస్ బ్యాంక్ కు సంబంధించిన ట్రేడింగ్ పోర్టల్‌లో ఏర్పడిన ఓ సాంకేతిక సమస్య ఇప్పుడు కస్టమర్లను ఆందోళనలోకి నెడుతోంది.ఎందుకంటే ట్రేడింగ్ పోర్టల్ లోకి వెళ్తుంటే తమ ఖాతాతో పాటు ఇతరుల ఖాతాల్లోకి యాక్సెస్ లభిస్తోందని, అలాగే వారి తరఫున ట్రేడింగ్ చేసేందుకు కూడా అవకాశం ఉందని పలువురు ఖాతాదారులు ఫిర్యాదులు చేస్తున్నారు.వెంకీ అనే ఎన్నారై తాజాగా యాక్సిస్ బ్యాంక్ ట్రేడింగ్ అకౌంట్ లోకి వెళ్తుంటే ఇతరుల ఖాతాలు కూడా తనకు కనిపిస్తున్నాయని గుడ్ రిటర్న్ వెబ్ సైట్ కు వెల్లడించాడు. అయితే ఇలా కొన్నిసార్లు మాత్రమే జరుగుతుందని అతను వెల్లడించాడు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ఈ సమస్య ఎదురవుతోందని ఆయన తెలిపాడు. దీంతో మార్కెట్ ట్రేడింగ్ సమయంలోనే ఈ సమస్య తలెత్తుతున్నా యాక్సిస్ బ్యాంక్ కానీ సెబీ కానీ పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. దీనికి ఆధారంగా తాను యాక్సిస్ బ్యాంక్ తో పాటు రిజర్వ్ బ్యాంక్, సెబీకి పెట్టిన మెయిన్స్ ను గుడ్ రిటర్న్స్ పోర్టల్ తో పంచుకున్నాడు.వెంకీ చేసిన ఫిర్యాదు ఆధారంగా చూస్తే ఇందులో వ్యక్తిగత సమాచార భద్రత, డేటా గోప్యత, డేటా రక్షణ, రెగ్యులేటరీ బ్రీచ్, నైతిక ఉల్లంఘనలు జరుగుతున్నట్లు అర్థమవుతోంది. ఇలాగే తనకు తెలియకుండా, సమ్మతి లేకుండా తన ఖాతాలో ఎవరైనా లావాదేవీలు జరపవచ్చనే అంశంపై చాలా ఆందోళన చెందుతున్నట్లు వెంకీ తెలిపాడు.తన ఖాతాలో జరిగిన ఏవైనా అనధికారిక లావాదేవీలకు తాను బాధ్యత వహించనని, తన నష్టాలకు, అన్నింటికీ యాక్సిస్ బ్యాంక్ నుండి పరిహారం కావాలని ఆయన కోర్నుతున్నాడు. ఈ సాంకేతిక సమస్య కారణంగా తాను ఎదుర్కొనే ఒత్తిడి, కష్టాలు కస్టమర్ల డేటాను రక్షించడానికి, నమ్మకాన్ని కాపాడుకోవడానికి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాక్సిస్ బ్యాంక్‌ని కోరాడు.

# బెంగళూరులో వైఎస్ జగన్, వైసీపీ లీడర్స్ కే క్లారిటీ లేదు, టీడీపీ చేతికి మరో అస్త్రం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మరోసారి బెంగళూరు వెళ్లారు. విజయవాడలో వైసీపీ నాయకులతో వరుస బేటీలతో జగన్ బిజీగా గడిపారు.ఆంధ్రప్రదేశ్ లో అధికారం దూరం అయిన తరువాత జగన్ పలు జిల్లాల వైసీపీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇదే సందర్భంలో పార్టీ భలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై జగన్ వారితో చర్చించారని తెలిసింది.అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయిన తరవాత ఆంధ్రప్రదేశ్ లో అధికారానికి వైసీపీ దూరం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ ఎక్కువగా బెంగళూరుకు వెళ్లి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయిన తరువాత వైసీపీ అధ్యక్షుడు జగన్ తొమ్మిదోసారి బెంగళూరు వెళ్లారని వైసీపీకి చెందిన కొందరు నానయకులు అంటున్నారు.అనుకున్న ప్రకారం అన్ని జరిగి ఉంటే జగన్ ఇప్పటికే లండన్ లో ఉండాలి. ఈనెల 3వ తేదీ నుంచి 25వ తేదీ వరకు తాను లండన్ పర్యటకు వెలుతానని మాజీ సీఎం జగన్ సీబీఐ కోర్టును అనుమతి కోరారు. జగన్ లండన్ పర్యటకు హైదరాబాద్ లోని సీబీఐ కోర్టు అననుమతి ఇచ్చింది. అయితే మాజీ సీఎం జగన్ పాస్ పోర్టు రెన్యువల్ విషయంలో విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొన్ని షరతులు విధించింది.విజయవాడ ప్రత్యేక కోర్టు విధించిన షరతులను రద్దు చెయ్యాలని జగన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. పాస్ పోర్టు రెన్యువల్ విషయంలో జగన్ లండన్ పర్యటన విషయంలో వైసీపీ నాయకులకే ఓ క్లారిటీ లేదని తెలిసింది. మాజీ సీఎం వైఎస్ జగన్ లండన్ పర్యటన ఉంటుందా ?, వాయిదా వేసుకుంటారా ? అనే విషయంలో ఇంకా స్పష్టతలేదని వైసీపీకి చెందిన కొందరు నాయకులు అంటున్నారు.మరో వైపు బెంగళూరు వెళ్లిన జగన్ వైసీపీ నాయకులతో భేటీ కానున్నారని తెలిసింది. వైసీపీకి చెందిన నాయకులు చాలా మంది బెంగళూరులోనే ఉంటున్నారు. జగన్ ను బెంగళూరులో తీరికగా కలిసి ఆయనతో పలు అంశాలపై చర్చ జరపడానికి అవకాశం ఉంటుందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.ఇంకో విషయం ఏమిటంటే బెంగళూరులో జగన్ ను బేటీ అయినా ఎల్లో మీడియాకు ఎలాంటి సమాచారం అందదని, ఎలాంటి సమస్య ఉండదని వైసీపీకి చెందిన కొందరు నాయకులు అంటున్నారు. మొత్తం మీద మాజీ సీఎం జగన్ బెంగళూరులో ఎన్ని రోజులు ఉంటారు అనే విషయంలో వైసీపీ నాయకులకు కూడా సమాచారం లేదని తెలిసింది.

# ప్రమాదంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ.. 452 కంపెనీలు దివాళా!



న్యూఢిల్లీ : అమెరికాలోని తాజా గణాంకాల ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉంది. ఈ నేపథ్యంలో వచ్చే వారం జరిగే పాలసీ సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉంది.అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, అక్కడ మాంద్యం మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది. తాజా నివేదికల ప్రకారం.. గత మూడు నెలల్లో అమెరికాలోని చిన్న కంపెనీల ఆదాయాల్లో 37 శాతం క్షీణత ఉంది. 2010 తర్వాత ఇదే అత్యధికం. 2020లో కరోనా కాలంలో కూడా ఇలా జరగలేదు. అప్పుడు 35 శాతం చిన్న కంపెనీల ఆదాయాల్లో త్రైమాసిక క్షీణత ఉంది.లేబర్, మెటీరియల్ ఖర్చులు పెరగడం, అమ్మకాలు క్షీణించడం కంపెనీల ఆదాయాలను దెబ్బతీశాయి. ఇటీవల.. చిన్న కంపెనీల అమ్మకాల సామర్థ్యం నాలుగేళ్లలో కనిష్ట స్థాయికి పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో కూరుకుపోవడంతో అమెరికాలోని చిన్న కంపెనీలు ఇబ్బందుల్లో పడుతున్నాయి. అమెరికాలో 3.3 కోట్ల చిన్న కంపెనీలు ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థలో 44% వాటాను కలిగి ఉన్నాయి. ఈ కంపెనీల్లో 6.17 కోట్ల మంది పనిచేస్తున్నారు. ఇది మొత్తం ప్రైవేట్ రంగంలో 46.4 శాతం.

**452 కంపెనీలు దివాళా..**

అమెరికాలో ఏడాది తొలి ఎనిమిది నెలల్లోనే 452 పెద్ద కంపెనీలు దివాళా తీశాయి. గత 14 ఏళ్లలో ఇది రెండో అత్యధిక సంఖ్య. 2020 సంవత్సరంలో కరోనా మహమ్మారి తాకినప్పుడు.. లాక్‌డౌన్ కారణంగా, సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లో అంటే ఆగస్టు వరకు 466 కంపెనీలు దివాళా తీశాయి. ఈ ఏడాది ఆగస్టులో 63 కంపెనీలు దివాళా తీయగా, జూలైలో 49 కంపెనీలు దివాలా తీశాయి.

# పులివెందుల కాలేజీలో సీట్ల భర్తీకి ఎన్ఎంసీ ఆమోదం విస్మయాన్ని కలిగిస్తోంది



అమరావతి: పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల (2024-25)లో ఎంబీబీఎస్‌లో ప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం 'అండర్ టేకింగ్' ఇవ్వకున్నా జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతి ఇవ్వడం విస్మయం కలిగిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు.ఎన్ఎంసీ గుర్తించిన సమస్యల పరిష్కారానికి నిధుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. జగన్ ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక లేకుండా, బాధ్యత రాహిత్యంతో కళాశాలల భవన నిర్మాణాలు ప్రారంభించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని సచివాలయంలో శుక్రవారం విలేకర్లకు తెలిపారు. పులివెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లి కళాశాలల భవన నిర్మాణాలను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేస్తామన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభించాలని పేర్కొన్న ఏడింట్లో పిడుగురాళ్ల వైద్య కళాశాలలో మాత్రమే ప్రవేశాలు చేపడతామన్నారు. 2024-25లోని 4, 2025-26లోని 6 కళాశాలలను పీపీపీ విధానంలో నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందని వెల్లడించారు.

**17 కళాశాలల్లో 25% పనులు మాత్రమే పూర్తి**

కేంద్ర ప్రభుత్వం రూ.1,600 కోట్లు పెట్టి మంగళగిరి ఎయిమ్స్‌ను 17 నెలల్లో వినియోగంలోకి తెచ్చిందని సత్యకుమార్ తెలిపారు. 'జగన్ ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8,480 కోట్లు అవసరమని పేర్కొంది. ఇందులో రూ.4,948 కోట్లను నాబార్డు, సీఎస్ఎస్, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధి కింద పొందుతామని తెలిపింది. ప్రస్తుతానికి 25% విలువైన పనులే పూర్తయ్యాయి. రూ.1,451 కోట్లు చెల్లింపులే జరిగాయి. 2025-26లో ప్రారంభించాలనుకున్న కళాశాలల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. పీజీ వైద్య సీట్ల కేటాయింపులకు తగ్గట్లు కేంద్రం ఇచ్చిన రూ.700 కోట్లనూ జగన్ ప్రభుత్వం దారి మళ్లించింది. నిధులు పొందే విధానం అస్తవ్యస్తంగా ఉంది. ఈ పరిస్థితుల్లో కొత్త వైద్య కళాశాలల్లో ప్రభుత్వపరంగా తరగతులు నిర్వహించడం సాధ్యమవుతుందా? మాజీ సీఎం జగన్ తన సొంత నియోజకవర్గంలోని పులివెందుల కళాశాలలోనూ సౌకర్యాలు కల్పించలేదు' అని సత్యకుమార్ వివరించారు.

**ఆయుష్ సేవల విస్తృతికి రూ.90 కోట్లు**

ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. విజయవాడలోని ఆయుర్వేద కళాశాలలో సీట్ల కేటాయింపునకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. ఆయుష్ వైద్య సేవల విస్తృతికి కేంద్రం 2024-25కు సంబంధించి రూ.90.84 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపిందని చెప్పారు. సచివాలయంలో మంత్రి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. 'గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆయుష్ వైద్య సేవలు ఘోరంగా తయారయ్యాయి' అని విమర్శించారు.

# ఒక కుటుంబంలో ఎంత మంది ఆయుష్మాన్ కార్డులు పొందవచ్చు? నిబంధనలేంటి?




అమరావతి :ఆయుష్మాన్ భారత్ యోజన అనేది ప్రజలకు ఉచిత చికిత్స అందించే పథకం. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ హెల్త్ స్కీమ్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత అది ఆయుష్మాన్ కార్డ్‌గా మారి దీని ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించవచ్చు.ప్రభుత్వం మీకు ప్రతి సంవత్సరం ఇంత మొత్తంలో కవర్ ఇస్తుంది. మొత్తం ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. బుధవారం ఈ ప్రభుత్వ పథకంలో పెను మార్పు తీసుకురాగా, 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరినీ 'ఆయుష్మాన్ యోజన'లో చేర్చాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

**ఒక కుటుంబంలో ఎంత మంది ఆయుష్మాన్ కార్డులు పొందవచ్చు?**

ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించినప్పుడు, దానితో పాటు అర్హతకు సంబంధించిన వివరాలను కూడా విడుదల చేస్తుంది. ఒకే కుటుంబానికి చెందిన ఎంత మంది ఆయుష్మాన్ కార్డును పొందవచ్చో తెలుసుకుందాం. ఈ ప్రభుత్వ పథకంలో అవసరమైన వారికి సౌకర్యాన్ని అందించడానికి అటువంటి పరిమితిని ఏదీ సెట్ చేయలేదు. అంటే, ఒక కుటుంబం నుండి చాలా మంది వ్యక్తులు ఆయుష్మాన్ కార్డును పొందవచ్చు. అయితే ఈ కుటుంబ సభ్యులందరూ ఈ పథకానికి అర్హులై ఉండాలి.

**34 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ :**ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే, ఆయుష్మాన్ భారత్ పథకం కింద జారీ చేసిన ఆయుష్మాన్ కార్డుల సంఖ్య 2024 జూన్ 30 నాటికి 34.7 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో 7.37 కోట్ల మంది జబ్బుపడిన వ్యక్తులకు రూ.లక్ష కోట్ల విలువైన ఆసుపత్రిలో చేరేందుకు అనుమతి లభించింది.

# కౌశిక్ రెడ్డి వివాదంలో కొత్త మలుపు- గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు



హైదరాబాద్ : మూడు రోజులు తెలంగాణ రాజకీయాలను కాకా పుట్టిస్తున్న అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి వివాదం మరో మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్య తీసుకున్నారు.గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు కుమారుడు, మరో ఇద్దరు నేతలను కూడా ఈ కేసులో చేర్చారు.గాంధీని పీఏసీ ఛైర్మన్గా చేయడం వివాదం మొదలైంది. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారికి పదవులు ఇవ్వడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడాని కంటే ముందే వాళ్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము పంపించిన గాజులు చీర ధరించి ప్రజల్లో తిరగాలని అన్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఇంకా బీఆర్ఎస్లో ఉన్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా పార్టీలో ఉంటే తెలంగాణ భవన్కు వచ్చి మీడియాతో మాట్లాడాలని సూచించారు. లేదంటే తానే గాంధీ నివాసానికి వెళ్లి ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని చెప్పారు.ఇలా మొదలైన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీ ఇంటికి బయల్దేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే ఇంతలో తన అనుచరులతో గాంధీ మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారు. గాంధీ అనుచరులు కొందరు కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించారు. అటు కౌశిక్ రెడ్డి అనుచరులు కూడా కోడిగుడ్లు, టమోటాలతో ఎదురు దాడి చేశారు. ఇటు నుంచి రాళ్లు ఇతర వస్తువులతో గాంధీ అనుచరులు దాడి చేశారు. ఇలా గురువారం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద యుద్ధ వాతావరణం తలపించింది.పోలీసులు జోక్యం చేసుకొని గాంధీని అక్కడి నుంచి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే సాయంత్రానికి పోలీసు కమిషనరేట్ వద్ద మళ్లీ హడావుడి మొదలైంది. కౌశిక్ రెడ్డికి మద్దతు సీన్లోకి బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్‌హా ఇతరులు వచ్చారు. ఈ హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది.శుక్రవారం కూడా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు గాంధీ ఇంట్లో సమావేశానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డిని కూడా మరోసారి హౌస్ అరెస్టు చేశారు. ఇలా రెండు రోజుల పాటు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ పరిణామాలను సీరియస్గా తీసుకున్న ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. గాంధీని విమర్శించే క్రమంలో కౌశిక్ రెడ్డి ఆంధ్ర వాళ్లు అంటూ తేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రభుత్వం కూడా సీరియస్గా స్పందిస్తోంది. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ల గళాటా చేసిన గాంధీతోపాటు ఆయన బంధువులు, అనుచరులపై కేసులు పెట్టింది.కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి విధ్వంసం చేసిన కేసులో అరికెపూడి గాంధీ, ఆయన సోదరుడు, కుమారుడితోపాటు కార్పొరేటర్లు, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్పై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారు. ఇప్పుడు ఇది తెలంగాణలో తీవ్రం సంచలనంగా మారుతోంది.

# ఆధార్‌లేనోళ్లతో అడ్డగోలు దందా.. హైదరాబాద్‌లో వెలుగుచూసిన మాఫియా



హైదరాబాద్: దేశ, విదేశాల నుంచి ఇక్కడకు వచ్చిన అక్రమ వలసదారులకు తోపుడుబండ్లు ఇచ్చి వ్యాపారం సాగిస్తున్న దళారుల దందా తాజాగా వెలుగు చూసింది. గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, జియాగూడ తదితర ప్రాంతాల్లో రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరువ్యాపారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలానాలు, కేసులు నమోదు చేసేందుకు చిరునామా అడిగితే తమ పేరుతో ఆధార్, ఓటరు గుర్తింపుకార్డులు, మొబైల్ ఫోన్లు లేవన్నారు. తాము ఎక్కడ నుంచి వచ్చామనేది చెప్పకుండా ఏమార్చే ప్రయత్నం చేసినట్టు సమాచారం. 40 మంది పశ్చిమబెంగాల్, బిహార్, బంగ్లాదేశ్ నుంచి వచ్చినట్టు భావిస్తున్నారు. వీరిని పనిలో కుదుర్చుకున్న వ్యక్తిని ప్రశ్నించేందుకు ప్రయత్నించిన పోలీసులపై అతడు తిరగబడినట్టు తెలుస్తోంది.

**వీళ్లే ఎందుకంటే..:** పాన్‌మసాలా ప్యాకెట్ కొనిస్తే చాలు రోజంతా పనిచేస్తారు. పూట భోజనం పెట్టిస్తే రేయింబవళ్లు కష్టపడతారు. సొంతూళ్లో ఉపాధిలేక పొట్టకూటి కోసం బిహార్, యూపీ, రాజస్తాన్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ నుంచి వేలాది మంది నగరానికి వలస వస్తున్నారు. కొందరు రౌడీషీటర్లు, దుకాణదారులు వీరికి తోపుడుబండ్లు అప్పగించి కూరగాయలు, పండ్లు, వస్తువులను విక్రయించే ఏజెంట్లుగా మార్చుకుంటున్నారు. ఒక్కొకరికి రోజుకు రూ.100 చొప్పున కమీషన్ ఇస్తున్నారు. అక్కడ వచ్చే జీతం చాలక కొందరు డ్రగ్స్ సరఫరా, ద్విచక్రవాహనాలు, గృహదొంగతనాలకు పాల్పడుతున్నట్టు పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. పోలీసు రికార్డుల్లో వీరి వివరాలు నమోదు చేయకపోవటంతో నిందితులను గుర్తించటం సవాల్‌గా మారుతోందన్నారు.


**భారీగా బంగ్లాదేశీయులు?**: కొద్దినెలల వ్యవధిలోనే రైల్వేపోలీసులు సుమారు 10 మంది బంగ్లాదేశీయులను అరెస్ట్ చేశారు. వీరిలో మైనర్లను సొంతూరు చేర్చారు. నగరంలోని దళారులు, బంధువుల ద్వారా నగరానికి చేరిన బంగ్లాదేశీయులు గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, హబీబ్‌నగర్, జియాగూడ, చాంద్రాయణగుట్ట, బార్కస్, అత్తాపూర్, బాలాపూర్ తదితర ప్రాంతాల్లో స్థానికులతో కలసి కూలీపనులు, చిరు వ్యాపారాలు, దొంగతనాలకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

# చిత్తూరులో విషాదం.. పెళ్లైన ఐదు రోజులకే నవ వరుడు మృతి.. అసలు ఏం జరిగింది..?



అమరావతి: కాళ్లపారాణి ఆరనేలేదు. పెళ్లికి వేసిన పందిరి తీయనేలేదు. అప్పగింతలు కూడా పూర్తయ్యాయో లేదో.. అప్పుడే ఆ నవ వధువు కలలు కల్లలయ్యాయి. ఏడు అడుగులు వేసి, మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన జంటను దురదృష్టం వెంటాడింది. పెళ్లైన ఐదు రోజులకే వరుడు అకస్మాత్తుగా చనిపోయాడు. ఈ విషాద ఘటన చిత్తూరు జిల్లాలోచోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా వి. కోట పట్టణలో పెళ్లయిన 5 రోజులకే నవ వరుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని వెంగసంద్రాకు చెందిన 28 ఏళ్ల కార్తీక్ అనే యువకుడికి ఇటీవలే పెళ్లయ్యింది. రామకుప్పం మండలం కొల్లుపల్లికి చెందిన భవాని అనే యువతితో ఐదు రోజుల కిందట పెళ్లి జరిగింది. అయితే పెళ్లి తంతు పూర్తయిన తర్వాత బంధువులు అందరూ ఇళ్లకు వెళ్లిపోయారు. అప్పగింతల కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఇక దాంపత్య జీవితం సంతోషంగా సాగిద్దామని ఆ కొత్త జంట భావిస్తున్న సమయంలో దురదృష్టం వెంటాడింది. శుక్రవారం ఐదవరోజు కార్తీక్ అత్తగారింటికి వచ్చాడు. అయితే అనారోగ్యంగా ఉందంటూ భార్యను తీసుకుని ప్రైవేట్ క్లినిక్‌కు వెళ్లాడు. అక్కడే చికిత్స పొందుతూ చనిపోయాడు. అయితే గుండెపోటుతో చనిపోయాడని కొంతమంది చెప్తున్నారు. మరోవైపు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. కార్తీక్ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని అతనికి కేవలం గ్యాస్ట్రిక్ తో ఇబ్బంది పడ్డారని కాని వైద్యులు సరైనా వైద్యం అందించలేదంటూ ఆందోళనకు దిగారు. మరోవైపు సమాచారం తెలుసుకున్న పోలీసులు.. అక్కడకు చేరుకుని కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# ట్రాఫిక్ డ్యూటీల్లో ట్రాన్స్‌జెండర్లు.. తెలంగాణ సర్కార్ సరికొత్త డెసిషన్



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను వలంటీర్లుగా నియమించాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. ట్రాన్స్‌జెండర్లను థర్డ్ జెండర్‌గా గుర్తించాలని 2014లో 'సుప్రీం' ఇచ్చిన తీర్పు మేరకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు పాలసీ డెసిషన్ తీసుకున్నది. దానికి కొనసాగింపుగా అనేక రాష్ట్రాల్లో ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఆ వ్యవస్థలన్నీ వారిని గుర్తించడంతో పాటు ఆడ, మగ లాగానే వారూ వివక్షకు తావు లేకుండా జీవించాలనే ఉద్దేశంతో రూపొందినవని ఆయా ప్రభుత్వా లు పేర్కొన్నాయి. తెలంగాణలో గత ప్రభుత్వం సైతం ట్రాన్స్‌జెండర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసింది. ప్రస్తుత సర్కారు మాత్రం ఓ అడుగు ముందుకేసి వారికి ఓ వైపు ఉపాధి కల్పించడంతో పాటు సమాజంలో బాధ్యతలను అప్పజెప్పేలా నిర్ణయం తీసుకున్నది. దేశంలోని పలు మెట్రో నగరాలతో పోలిస్తే ట్రాఫిక్ సమస్యలు హైదరాబాద్‌లో తక్కువగా ఉన్నా ట్రాన్స్‌జెండర్లను వాలంటీర్లుగా నియమించి వారితోనే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు.

**తమిళనాడులో పోలీసు శాఖలో..**

తమిళనాడులో జయలలిత సీఎంగా ఉన్న టైంలో అక్కడి పోలీస్ శాఖలో ట్రాన్స్‌జెండర్లను రిక్రూట్ చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. పలువురిని సబ్ ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు. ఇందుకోసం ఫిజికల్ ఫిట్‌నెస్, ఎంపిక ప్రక్రియకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించారు. ఆ తర్వాత కర్ణాటక ప్రభుత్వం 2017లో పాలసీ తీసుకురాగా 2022లో కేరళ ప్రభుత్వం సైతం ట్రాన్స్‌జెండర్లను పోలీసు శాఖలో రిక్రూట్ చేసే విధానానికి శ్రీకారం చుట్టింది. వారికి శారీరక ధారుఢ్య పరీక్షలు, ఫిజికల్ ఫిట్‌నెస్ నిర్ణయించేందుకు కమిటీ ఏర్పాటు చేసింది. అప్పటికే చత్తీస్‌గఢ్‌లో 13 మంది ట్రాన్స్‌జెండర్లు పోలీస్ కానిస్టేబుళ్లుగా నియమితులయ్యారు. కర్ణాటక ప్రభుత్వం సైతం ఇదే తరహాలో నియామకాలు చేపట్టింది.

**తెలంగాణ ప్రభుత్వం సైతం..**

తెలంగాణ ప్రభుత్వం సైతం ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ నియంత్రణలో హోంగార్డుల తరహాలో వలంటీర్లుగా నియమించాలని నిర్ణయం తీసుకున్నది. మూడు కీలకమైన సమస్యలను ఏకకాలంలో పరిష్కరించేలా సీఎం రేవంత్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్న మాటలు వినిపించాయి. ట్రాన్స్‌జెండర్లను ప్రభుత్వం గుర్తించడం, వారికి ఉపాధి కల్పించడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే పనులు అప్పగించడం ద్వారా సామాజిక బాధ్యతను వారి చేత గుర్తింపజేయడం అని పలువురు వ్యాఖ్యానించారు.

# దేశ ప్రజలకు మోడీ సర్కార్ శుభవార్త.. ఇక ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికి వర్తింపు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు దేశంలోని 70 ఏళ్లు పైబడిన ప్రతి సీనియర్ సిటిజన్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన–ఆయుష్మాన్ భారత్ ప్రయోజనం పొందుతారు. ధనిక, పేద అనే తేడా ఉండదు. అయితే అందరినీ దీని పరిధిలోకి తీసుకురానున్నారు. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేసారు. అలాగే ఆయుష్మాన్ భారత్ యోజన కింద ఇది కొత్త కేటగిరీ అని అన్నారు. దీని కింద 70 ఏళ్లు పైబడిన ప్రతి సీనియర్ సిటిజన్‌కు ఉచిత చికిత్స సౌకర్యంతో పాటు 5 లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమాను ప్రభుత్వం అందిస్తుంది.

**సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ఎలా పని చేస్తుంది?**

ఈ పథకం ప్రయోజనాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వివరిస్తూ, 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇది సమగ్ర ఆరోగ్య కవరేజీ అని అన్నారు. ప్రస్తుతం 12.3 కోట్ల కుటుంబాలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ యోజనలో భాగమైన కుటుంబాలు, వారి కుటుంబంలో ఒక్కరు కూడా 70 ఏళ్లు పైబడి ఉంటే, వారు సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు అదనంగా రీ–అప్ పొందుతారు. ఇది షేర్డ్ హెల్త్ కవర్ అవుతుంది. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ యోజన కింద కవర్ చేయని కుటుంబాలు. 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు కవర్ చేయబడతారు మరియు సంవత్సరానికి రూ. 5 లక్షల సాధారణ కవర్ పొందుతారు. ఈ ఆయుష్మాన్ భారత్ కేటగిరీలో 70 ఏళ్లు పైబడిన దంపతులు ఉంటే, ఇద్దరికీ రూ.5 లక్షల బీమా కవరేజీ ఒకే విధంగా ఉంటుంది. మధ్యతరగతి, ఉన్నత తరగతి అనే తేడా లేకుండా అందరూ దీని వల్ల ప్రయోజనం పొందుతారు. ఇది మాత్రమే కాదు, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఆర్మీ హెల్త్ స్కీమ్ ఏదైనా ఆరోగ్య పథకం కింద కవర్ చేయబడిన సీనియర్లు. వారందరూ తమ పాత స్కీమ్‌ను కొనసాగించడానికి లేదా ఆయుష్మాన్ భారత్ కవర్‌ని ఎంచుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ లేదా ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న సీనియర్ సిటిజన్‌లు కూడా ఆయుష్మాన్ భారత్‌లో చేరే అవకాశం ఉంటుంది. ఈ పథకం ద్వారా ప్రజలు ఉచితంగా లబ్ధి పొందనున్నారు. అయితే, దీని కోసం ప్రభుత్వం సీనియర్ సిటిజన్లందరినీ బీమా తీసుకోవాలని కోరుతుంది. దరఖాస్తు ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుంది. ఈ కేటగిరీ కోసం ప్రభుత్వం రూ.3,437 కోట్లను ప్రాథమిక కేటాయింపులు చేసింది.

# మంచి ఛాన్స్ మిస్ చేసుకున్న బీజేపీ..!

హైదరాబాద్ : తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలున్నాయి అనేది అందరూ అనేదే. మొన్నటి ఎన్నికల్లో ఎనిమిది ఎంపీలు గెలిచిన తర్వాత.. ఆ పార్టీ ఫుల్ ఫోకస్ చేస్తుందనుకున్నారు అంతా. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఒక్క స్థానం దక్కించుకోకపోగా.. ఉన్న ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా పార్టీ మారుతున్నారు. ఈ క్రమంలో ఆ స్థానాన్ని బీజేపీ భర్తీ చేస్తుందనుకున్నారు అంతా. కానీ ఎన్ని మంచి అవకాశాలు వచ్చినా బీజేపీ రాష్ట్ర నాయకత్వం సరిగా స్పందించడం లేదు. దీంతో పార్టీ క్యాడరే అధినాయకత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తుంది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన తెలంగాణ, ఆంధ్రా వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద దుమారమే రేపుతున్నాయి. కాస్త ఆలస్యంగా అయినా కాంగ్రెస్ రియాక్ట్ అయినా బీజేపీ మాత్రం మౌనంగా ఉండటం తీవ్ర చర్చనీయాశం అయింది. అధికారంలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి పట్టు లేదు అన్నది ఓపెన్ సీక్రెట్. కానీ బీజేపీకి అలా కాదు. ఆ పార్టీకి నగరం అంతటా కార్పొరేటర్లు ఉన్నారు. బీఆర్ఎస్ కు చెమటలు పట్టించేలా గత గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ ఫలితాలు రాబట్టింది. పైగా మరో ఏడాదిన్నరలో మళ్లీ గ్రేటర్ ఎన్నికలు ఉన్నాయి.

# అర్జెంటుగా తెలంగాణ రాజకీయాల్లోకి చంద్రబాబు వచ్చేయాలి.. కేసీఆర్‌కు మరో ఆప్షన్ లేదు



హైదరాబాద్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఒకప్పుడు ఏ స్థాయిలో ఉద్యమం సాగిందో అందరికీ తెలిసిందే. ఉద్యమ నేతగా కేసీఆర్ తెలంగాణవాదాన్ని ఎత్తుకొని చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. ఉద్యమం సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రెండు కళ్ల సిద్ధాంతాన్ని పాటించడంతో.. రాష్ట్రంలో అసలు తెలుగుదేశం పార్టీ లేకుండా చేయాలని కంకణం కట్టుకున్నారు. కేసీఆర్ అనుకున్నట్లుగానే చివరకు ప్రత్యేక రాష్ట్రం వచ్చాక.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మనుగడ లేకుండా చేయగలిగారు. రాష్ట్రంలో ఆ పార్టీ పేరు వినపడకుండా చేయడంలో సక్సెస్ అయ్యారు. దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ఏలారు. ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించారు. ఇటీవలి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా అధికారం కోల్పోయారు. దాంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గద్దెనెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి తొమ్మిది నెలలు కావస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. గత మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇద్దరు ఎమ్మెల్యే మధ్య నెలకొన్న వివాదం ఒక్కసారిగా రాజుకుంది. అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల మధ్య నెలకొన్న వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ వివాదంలో మరోసారి ప్రాంతీయత సెంటిమెంట్ తెరమీదకు వచ్చింది. ఇటీవల కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ, ఆయన అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఆ క్రమంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర నుంచి వచ్చి తెలంగాణ వారిపై ప్రతాపం చూపుతున్నారని సంచలన వ్యాఖ్యలే చేశారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు ఉచ్చులో పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. అందుకే.. హైడ్రా, బైడ్రా అంటూ ఏవేవో తీసుకొచ్చి పెట్టుబడి పెట్టే కంపెనీలను భయపెడుతున్నారని ఆరోపించారు. వాటిని హైదరాబాద్‌లో లేకుండా అమరావతికి తరలించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు కాస్త తెలంగాణ ప్రజలను ఆలోచనలో పడేశాయి. మరోవైపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఖరి కూడా వీటిని బలాన్ని చేకూరుస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే.. చంద్రబాబును మళ్లీ తెలంగాణ రాజకీయాల్లోకి తెలంగాణలోకి తీసుకురావాలని రేవంత్, ఆయన టీమ్ ప్రయత్నిస్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రధానంగా ఆరోపిస్తోంది. అందులోభాగంగానే హైదరాబాద్‌కు పెట్టుబడులు రాకుండా.. అన్నింటినీ అమరావతికి తరలిస్తున్నారని పెద్ద బాంబే పేల్చారు. దీనికి మరింత కలిసొచ్చేలా ఇటీవల చంద్రబాబుతో తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. దాని వెనకాల కూడా పెద్ద రాజకీయమే ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిని క్యాష్ చేసుకునేందుకు ఇప్పుడు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. దశాబ్దాలుగా కొట్లాది సాధించిన తెలంగాణలో మళ్లీ ఆంధ్ర వాళ్లు రాజకీయం చేయడానికి వస్తున్నారని సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తోంది. ఇందుకు.. చంద్రబాబును తెలంగాణ రాజకీయాల్లోకి స్వాగతిస్తోంది. చంద్రబాబుకు వెల్ కం చెప్పడం ఏంటా అని ఒకసారి ఆలోచిస్తే.. దాని వెనుక కూడా పెద్ద మర్మమే కనిపిస్తోంది. చంద్రబాబు తెలంగాణ రాజకీయాల్లో యాక్టివ్ చేసేందుకు ప్రయత్నిస్తే అది బీఆర్ఎస్‌కు ప్లస్ అవుతుంది. ఆంధ్రా బాబు మళ్లీ తెలంగాణను ఏలేందుకు వస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ రాజకీయం ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. మళ్లీ తెలంగాణను ఆంధ్ర నేతల చేతుల్లో పెట్టేందుకేనా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నది అనే సెంటిమెంటుతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నట్లుగానూ ప్రచారం జరుగుతోంది. ఏదిఏమైనా చంద్రబాబుకు ఇటు రేవంత్ రెడ్డి, అటు కేసీఆర్ ఇద్దరూ స్వాగతం చెబుతుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే.. ఇద్దరు ఉద్దేశాలు వేరే అయినప్పటికీ ఫైనల్లీ చంద్రబాబు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టాలని ఇద్దరూ కోరుకుంటున్నారు..!!

# శరీరదానం అంటే ఏంటి... దానం చేసిన శరీరంతో ఏం చేస్తారు?



అమరావతి : సీపీఎం ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్ట్ యోధుడు సీతారాం యేచూరి గురువారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణానికి ముందే తన బాడీ డొనేట్ చేయడానికి అంగీకరించారు. ఇంతకీ శరీరదానం అంటే ఏంటి? చనిపోయిన తరువాత వ్యక్తి దేహాన్ని దానం చేయాలంటే ముందుగా ఏం చేయాలి? దానంగా తీసుకున్న దేహాన్ని హాస్పిటల్ వారు ఏం చేస్తారు? ఎలా చేస్తారు? అసలు దేహాన్ని దానం చేయడం అనేది ఎందుకు ముఖ్యం? ప్రాణం లేని దేహం ఎవరికి, ఎందుకు ఉపయోగపడుతుంది? శరీరదానం చేయడానికి మన దేశంలో ఉన్న పద్ధతులేంటి? బతికున్న మనిషి అవయవదానం విషయానికొస్తే.. అత్యవసర పరిస్థితుల్లో కిడ్నీ దానం చేయొచ్చు. రక్తదానం చేయొచ్చు. అలాగే లివర్ కూడా దానం చేయొచ్చు. లివర్ ప్రత్యేకత ఏంటంటే, ఆరోగ్యంగా ఉన్న మనిషి శరీరంలో లివర్ మళ్లీ మామూలు సైజుకు పెరుగుతుంది. ఒకవేళ మనిషి బ్రెయిన్‌డెడ్ అయితే.. శరీరంలోంచి గుండె, కాలేయం, కిడ్నీలు, ఊపిరితిత్తులు, పెద్దపేగు వంటి అవయవాలు దానం చేయొచ్చు. ఒకవేళ మనిషి బ్రెయిన్ డెడ్ కాకుండా ఏవైనా ఇతర కారణాలతో లేదా సహజంగానే చనిపోయినట్లయితే.. వారి నేత్రాలు, ఎముకలు, గుండె కవాటాలు వంటివి దానం చేయొచ్చు. ఇవన్నీ కూడా అవయవదానం కిందకు వచ్చేవే. ఈ తరహా దానాలు అవి పొందిన మరో వ్యక్తికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తాయి. వారి ఆయుష్షును పెంచుతాయి. ఇది అందరికీ తెలిసిన విషయం. కానీ చాలామందికి తెలియని దానం మరొకటుంది.. అదే మొత్తం శరీరాన్ని దానం చేయడం.

**శరీరదానం అంటే ఏంటి ? ఎలా దానం చేస్తారు?**

ఒక మనిషి చనిపోయిన తరువాత మృత దేహాన్ని ఏదైనా మెడికల్ కాలేజీకి అప్పగించడమే ఈ శరీర దానం. సాధారణంగా చనిపోయిన వ్యక్తుల చివరి కోరిక ప్రకారమే వారి కుటుంబసభ్యులు ఈ నిర్ణయం తీసుకుంటుంటారు. అందుకోసం ఒక పద్ధతి, ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. ఎవరైనా తాము చనిపోయిన తరువాత తమ బాడీని దానం చేయాలనుకుంటే.. అంతకంటే ముందుగా వారికి సమీపంలో ఉన్న మెడికల్ కాలేజ్ లేదా ప్రభుత్వాస్పత్రికి వెళ్లి అందుకు సంబంధించిన అంగీకార పత్రం రాసి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేహాన్ని దానంగా పొందే అనుమతి ఉన్న ఎన్జీఓల సంస్థలకు కూడా దేహాన్ని దానం చేయొచ్చు.

**దానంగా తీసుకున్న దేహంతో ఏం చేస్తారు?**

మానవ శరీరంలో ఏయే అవయవం ఏ స్థానంలో ఉంటుంది, అవి ఏ పరిమాణంలో ఉంటాయి, ఎలా పనిచేస్తాయి అని చెప్పే శాస్త్రమే హ్యూమన్ అనాటమి. సాధారణంగా మెడిసిన్ చదివే విద్యార్థులకు ఈ హ్యూమన్ అనాటమి పాఠాలను తరగతి గదిలో బోర్డుపై, లేదా డిజిటల్ క్లాసుల్లో త్రీడి ఫార్మాట్‌లో ఉన్న అవయవాల బొమ్మలపై చెబుతుంటారు. లేదంటే మెడిసిన్ విద్యార్థులకు టీచింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన బొమ్మలను ఉపయోగించి ప్రొఫెసర్లు పాఠాలు చెబుతారు. వీటితో పాటు మెడికల్ కాలేజీలో అదే విద్యార్థులకు నేరుగా మనిషి అవయవక్రమం గురించి నేరుగా మనిషి శరీరంపైనే ప్రయోగాత్మకంగా వివరించి చెప్పేందుకు మన ముందున్న మరో మార్గమే ఈ శరీరదానం. ఇలా దానంగా వచ్చిన దేహాలతో మెడిసిన్ విద్యార్థులకు హ్యూమన్ అనాటమి పాఠాలు చెబుతారు. అందుకే మనం చనిపోయినా.. మన దేహం మరొకరికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో కొంతమంది ఇలా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ దేహాన్ని దానం చేసేందుకు అంగీకార పత్రం ఇస్తుంటారు.

**పాఠాలు, ప్రయోగాలు పూర్తయ్యాకా ఆ మృతదేహాన్ని ఏం చేస్తారు?**

మెడికల్ కాలేజీలో ఆ మృతదేహంపై ప్రయోగ పాఠాలు పూర్తయిన తరువాత ఏం చేస్తారు అనేది ఇంకో ప్రశ్న. అయితే, తమ శరీరాన్ని దానం చేసిన వారి చివరి కోరిక, వారి ఆచార సంప్రదాయాలను గౌరవిస్తూ ఆ మృతదేహాన్ని పూడ్చిపెట్టడం లేక ఖననం చేయడం జరుగుతుంది. అనాథ శవాల విషయంలో వారు ఎవరు? వారి మతం ఏంటి? ఆచారం ఏంటనే విషయంలో స్పష్టత ఉండదు కనుక అలాంటి మృతదేహాల విషయంలో మెడికల్ కాలేజీ తమ సౌకర్యం ప్రకారమే ఆ దేహానికి అంత్యక్రియలు పూర్తిచేస్తాయి. ఒకవేళ డోనర్ కోరినట్లయితే.. మెడికల్ కాలేజీలో ప్రయోగాల అనంతరం పార్థివదేహాన్ని తిరిగి వారి కుటుంబసభ్యులకే అప్పగించే సంప్రదాయం కూడా ఉంది. కొన్ని దేశాల్లో ఇలా దానంగా వచ్చి మృతదేహాలకు ఘనంగా అంత్యక్రియలు పూర్తిచేయడంతో పాటు.. వారికి ఘన నివాళి అర్పించే కార్యక్రమాలు కూడా చేపడతారు. అంతేకాకుండా ఆ శరీరాన్ని దానం చేసిన వారి కుటుంబాలను ఆ కార్యక్రమానికి ఆహ్వానించి వారికి తమ సంస్థ తరుపున కృతజ్ఞతలు చెప్పడం కూడా జరుగుతుంది.

**ఎలాంటి దేహాలను దానంగా తీసుకోరు**

కొన్ని సందర్భాల్లో ఎవ్వరూ తీసుకోవడానికి ముందుకు రాని అనాథ శవాలను కూడా పోలీసులు మెడికల్ కాలేజీలకు దానంగా ఇస్తుంటాయి. ఏదేమైనా తమ పరిశోధనల కోసం లభించిన దేహాలను మెడిసిన్ విద్యార్థులు, ప్రొఫెసర్లు అత్యంత విలువైనవిగా భావిస్తారు. అయితే, అత్యంత తక్కువ సందర్భాల్లో మాత్రమే శరీరదానాన్ని తిరస్కరిస్తారు. ఉదాహరణకు కొన్నిసార్లు వ్యక్తులు చనిపోయిన పరిస్థితులను బట్టి వారి దేహాలకు పోస్టుమార్టం అవసరం అవుతుంది. అయితే, కొన్ని సందర్భాల్లో పోస్టుమార్టం వల్లే శరీరదానాలను మెడికల్ కాలేజీలు తిరస్కరిస్తుంటాయి.

**శరీరదానం ప్రక్రియలో గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం**

శరీరదానం చేయాలనే నిర్ణయం తీసుకున్న వారు ముందుగా తమ కుటుంబసభ్యులను ఒప్పించాలి. ఎందుకంటే వ్యక్తి చనిపోయిన తరువాత ఆ సమాచారాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చి శరీరదానానికి సహకరించాల్సింది వాళ్లే. వాళ్ల సహకారం లేకుంటే మెడికల్ కాలేజీ వాళ్లకు ఆ వ్యక్తి చనిపోయిన విషయం కూడా తెలిసే అవకాశం ఉండదు. అలాగే శరీరదానం గురించి అంగీకారపత్రం రాసి ఇచ్చేందుకు వెళ్లేటప్పుడు తమ కుటుంబంలో ఆ బాధ్యతను తీసుకునే వారిని కూడా వెంటపెట్టుకుని వెళ్లాలి.

**శరీరదానం చేసిన ప్రముఖులు**

గతంలో ఇలా శరీరదానం చేసిన ప్రముఖుల విషయానికొస్తే.. జూరిస్ట్ లీలాసేత్, సీపీఐఎం అగ్రనేత సోమ్‌నాథ్ చటర్జి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు, జన సంఘ్ నేత నానాజి దేశ్‌ముఖ్ వంటి వాళ్లున్నారు. తాజాగా సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా ఆ జాబితాలో చేరారు. గత కొద్ది రోజులుగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూసిన సీతారాం ఏచూరి పార్థివదేహాన్ని వారి కుటుంబసభ్యులు అదే ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి దానం చేశారు. జీవితాంతం సమాజ సేవ చేసి తమ జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన వాళ్లు.. తాము ఈ లోకంలో లేకపోయినా తమ దేహం మరో నలుగురికి ఉపయోగపడాలి అనుకునే గొప్పవాళ్లే ఇలా శరీరదానానికి ముందడుగేస్తారు.. అందుకే వాళ్లు ఎప్పటికీ చిరస్మరణీయులుగా మిగిలిపోతారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# హర్యానాలో 8 లక్షల ఉద్యోగార్థుల అలక-ఎన్నికల్లో ఓటింగ్ కు దూరం-కారణమిదే..!

న్యూఢిల్లీ : హర్యానాలో ఈసారి ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో తాము ఓటింగ్ కు దూరంగా ఉండాలని 8 లక్షల మంది నిరుద్యోగ యువత నిర్ణయించుకున్నారు. దీని వెనుక ఓ కీలక కారణమే ఉంది. దీంతో తాము ఈసారి ఎన్నికల్లో ఓటు వేయబోవడం లేదని తేల్చిచెప్పేస్తున్నారు. దీంతో అధికార బీజేపీ అభ్యర్థులకు ఇదో పెద్ద తలనొప్పిగా మారుతోంది. ఇంతకీ వారు ఎందుకు ఓటేసేందుకు నిరాశక్తత చూపుతున్నారో ఓసారి చూద్దాం. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గతంలో 2022లో 32 వేల ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. కామన్ ఎలిజబులిటీ టెస్ట్ పేరుతో ఓ పరీక్షను కూడా నిర్వహించింది. దీనికి 8 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకుని పరీక్షలు కూడా రాశారు. అయితే ఆ పరీక్షల ఫలితాలు ఇప్పటివరకూ వెల్లడించలేదు. దీంతో ఉద్యోగాల కోసం పరీక్షలు రాసినా ఫలితాలు వెల్లడించకపోవడం, తమకు ఉద్యోగాలు కల్పించకపోవడంపై వారంతా ఆగ్రహంగా ఉన్నారు. అందుకే ఈసారి ఎన్నికల్లో తాము ఓటేసేందుకు సిద్ధంగా లేమని ఈ నిరుద్యోగ అభ్యర్థులు చెప్పేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ సర్కార్ పై వీరికి ఉన్న ఆగ్రహం ఇప్పుడు ఆ పార్టీ అభ్యర్థులకు సమస్యగా మారబోతోంది. అయితే విపక్ష కాంగ్రెస్ కు కూడా వీరు ఓటు వేసే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో ఎన్నికల వేళ ఇరు పార్టీల్లోనూ ఇది టెన్షన్ రేపుతోంది. ఇదో ఎన్నికల అంశంగా మారిపోవడంతో అంతిమంగా ఇది ఎవరికి ప్రయోజనం కల్పించబోతోందో తెలియక హర్యానాలో అభ్యర్థులు తలపట్టుకుంటున్నారు.

# విశాఖపట్నం వందే భారత్‌పై రాళ్లు




విశాఖపట్నం: దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల జోరు రోజురోజుకూ పెరుగుతోంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ సెమీ హైస్పీడ్ రైళ్ల సర్వీసులను కేంద్ర ప్రభుత్వం ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 54 రైళు పట్టాలెక్కాయి. వేర్వేరు రాష్ట్రాలు/నగరాల మధ్య పరుగులు పెడుతున్నాయి. తాజాగా మరో 10 వందే భారత్ రైళ్లను ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకుని రాబోతోన్నారు. ఈ నెల 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ రూపంలో పచ్చజెండా ఊపి వాటిని ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రైల్వే అధికారులు చకచకా పూర్తి చేస్తోన్నారు. టాటా నగర్- పాట్నా, వారణాశి- దేవ్‌గఢ్, టాటానగర్- బరంపురం, రాంచీ- గొడ్డ, ఆగ్రా- వారణాశి, హౌరా- గయ, హౌరా- భాగల్‌పూర్, పుణే- నాగ్‌పూర్‌తో పాటు నాగ్‌పూర్- సికింద్రాబాద్, దుర్గ్- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్- విశాఖపట్నం రూట్ కూడా ఇప్పటికే ఖరారయింది. ఈ మార్గంలో ఇప్పటివరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో లేదు. దుర్గ్- విశాఖపట్నం మధ్య దూరం 566 కిలోమీటర్లు. ప్రస్తుతం రాకపోకలు సాగించడానికి ప్రస్తుతం 15 నుంచి 16 గంటల సమయం పడుతోంది. వందే భారత్ వల్ల ప్రయాణ సమయం భారీగా తగ్గుతుంది. 6 నుంచి 7 గంటల్లోగా గమ్యాస్థానాలకు చేరుకోవచ్చు. విజయనగరం జంక్షన్, బొబ్బిలి జంక్షన్, పార్వతీపురం, రాయగడ, ఖండేల్ రోడ్, టిట్లాగఢ్ జంక్షన్, మహాసముంద్, రాయ్‌పూర్ జంక్షన్, భిలాయ్ మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగిస్తుంది. ప్రస్తుతం ఈ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ నడుస్తోంది. కాగా ట్రయల్ రన్ సాగిస్తోన్న దుర్గ్- విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌పై అయిదుమంది వ్యక్తులు రాళు విసిరారు. మహాసముంద్ సమీపంలోని బగ్‌బహారా రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో సీ-2, సీ-4, సీ-9 కోచ్ అద్దాలు పగిలిపోయాయి. విశాఖపట్నం నుంచి దుర్గ్ వెళ్తోండగా రాత్రి 9 గంటల సమయంలో బగ్‌బహారాను సమీపించినప్పుడు దుండగులు రాళ్లు విసిరారు. రైల్వే పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులు- శివ్‌కుమార్ బఘేల్, దేవేంద్ర చంద్రకర్, జీతూ తండీ, లఖ్‌రాజ్ సొన్వాణి, అర్జున్ యాదవ్‌గా గుర్తించారు. అరెస్ట్ చేశారు. 1989 రైల్వే యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. వారిని రాయ్‌పూర్ రైల్వే కోర్టులో ప్రవేశపెట్టారు.

# వైసీపీ నాయకులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు



అమరావతి : వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడులు చేశారని మంగళగిరి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులో అనేక మంది వైసీపీ నాయకులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి కేసులో బాపట్ల మాజీ ఎంపీ, వైసీపీ నాయకుడు నందిగం సురేష్ ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపించిన విషయం తెలిసిందే. నందిగం సురేష్ ను విచారణ చేసి వివరాలు సేకరిం చడానికి కోర్టు అనుమతితో ఆయన్ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి కేసులో పలువురు వైసీపీ నాయకులు కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్, దేవినేని అవినాష్ సైతం సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. వైసీపీ నాయకులు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి కూడా సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి కేసులో విచారణకు హాజరు కావాలని వైసీపీ నాయకులు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి గ్రామీణ పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకావాలని తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి గ్రామీణ పోలీసులు సూచిం చారు. టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి చేశారని తలశిల రఘురా మ్, లేళ్ల అప్పిరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. వైసీపీ నాయకులకు 41 ఏ నోటీసులు ఇచ్చిన పోలీసులు శనివారం మధ్యాహ్నం విచా రణకు హాజరుకావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాల యంపై దాడి జరిగిన కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ ను హైదరాబాద్ లో అరెస్టు చేసిన తరువాత వైసీపీ నాయకులు ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు పరుగు తీశారు. వైసీపీ నాయకులకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు పోలీసులు విచారణకు పిలిచినప్పుడు వెళ్లాలని ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నాయకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# అమరావతిలో నిర్మాణాలపై ఐఐటీ నిపుణుల ప్రాథమిక నివేదిక



అమరావతి : అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై ఐఐటీ నిపుణులు ప్రాథమిక నివేదిక సమర్పించారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే ఐకానిక్ భవనాల కోసం ఫౌండేషన్ల నిర్మాణం పూర్తయింది. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సెక్రటేరియట్ ప్రధాన టవర్ల పునాదులు నీటిలో నానిపోయాయి. ఈ నిర్మాణాలను ఐఐటీ టీమ్ పరిశీలించింది. హైకోర్టు సచివాలయం మిగిలిన భవనాలకు ఎలాంటి ఢోకాల లేదని ఐఐటీ నిపుణులు ప్రైమరీ రిపోర్టులో తెలిపారు. బయట కనిపిస్తున్న తుప్పును తొలగిస్తే ఎలాంటి ఇబ్బందులుండవని తెలిపింది. ప్రతి భవనానికి కూడా తుప్పును క్లీన్ చేసి కెమికల్ ట్రీట్‌మెంట్ ఇచ్చి తిరిగి నిర్మాణాలు చేపట్టవచ్చని స్పష్టం చేసింది ఐఐటీ టీమ్. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిలభారత సర్వీసుల అధికారులు, గ్రూప్-1 అధికారులు, ఎన్జీవోలు, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన.. వివిధ దశల్లో ఉన్న భవనాల పటిష్ఠతను హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం పరిశీలించింది. వాటికి కూడా ఢోకా లేదని, నిర్మాణాలు కొనసాగించవచ్చని ఆ బృందం నిగ్గుతేల్చినట్టు సమాచారం.

# టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల రేసులో ఉన్నది వీరే..



హైదరాబాద్ : తెలంగాణకు కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకంపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కంటే ముందే ఈ నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముగ్గురు నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ల ఎంపికలో సామాజిక సమతుల్యత పాటించాలని కాంగ్రెస్ పెద్దలు సూచించినట్లు సమాచారం.

**వంశీచంద్‌రెడ్డి వైపే మొగ్గు..:** ఈ పోటీలో ఎస్టీ వర్గం నుంచి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఓసీ వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి పేర్లు ఉన్నాయని అంటున్నారు. అయితే కాంగ్రెస్ పెద్దలు వంశీచంద్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రస్తుతం ఏఐసీసీ సెక్రెటరీగా ఉన్నారు. ఆయన పేరును కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కోసం పరిశీలించే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎస్సీ వర్గం ఎమ్మెల్యేలు లక్ష్మణ్, వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు మరో ఐదారుగురు లీడర్ల పేర్లను కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కోసం పరిశీలించే ఛాన్స్ ఉందట.

**జగ్గారెడ్డికి ఆ పదవి..:** ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ఉన్నారు. ఆయనకు ఏఐసీసీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించనున్నారట. దీంతో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ పదవిని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి కేటాయించనున్నారని తెలిసింది. ఇందుకు సీఎం రేవంత్ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఈ పదవులకు నేతలను ఎంపిక చేసే విషయంలో త్వరలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. మొత్తం మీద ఈ పదవులకు ఎవరెవరు ఎంపికవుతారు అనే దానిపై కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# పక్కన పెట్టిన బ్యాచే వైసీపీకి దిక్కు!



అమరావతి : అన్నా మీకు వయసయిపోయింది.. ఇక తప్పుకోండి అన్న సీనియర్లను.. మీరు పనికి రారు అని వదిలేసిన వాళ్లను జగన్ బతిమాలి మరీ పార్టీ పదవులు ఇస్తున్నారు. జగన్ అపసోపాలు చూసి అధికారంలో ఉన్నప్పుడు కనీసం అపాయింట్మెంట్ ఇవ్వలేదు కదా అని నిష్టూరపడుతున్నారు ఆ నేతలు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పదవుల్ని భర్తీ చేసేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక మంది అధికారం అనుభవించారు. వివరీతంగా సంపాదించుకున్నారు. ఇప్పుడు వారిలో అత్యధిక మంది పార్టీ కోసం చేసేందుకు ముందుకు రావడం లేదు. జిల్లా అధ్యక్ష పదవులు కూడా తీసుకోవడంలేదు. అధికార ప్రతినిధులుగా ఉండేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో యాంకర్ శ్యామలకు ఆ పదవి ప్రకటించారు. భూమన కరుణాకర్ రెడ్డి, రోజాలకు చాన్సిచ్చారు. వీరు తప్ప ఎవరూ లేనట్లు అయింది పరిస్థితి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పొలిటికల్ వ్యవహారాల కమిటీలో నియమించారు. ఆయన పూర్తిగా డిప్రెషన్ లో ఉన్నారు. పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఎప్పుడు మీద పడుతుందో తెలియక ఆయన టెన్షన్ లో ఉన్నారు. జగన్ రెడ్డిని నమ్మి అన్ని అడ్డగోలు పనులు చేశారు పెద్దిరెడ్డి. దానికి అనుభవించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఇతర పార్టీల్లో కనీస బాధ్యతలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. వైసీపీ ఓడిపోయాక.. దాదాపుగా అందరూ అస్త్ర సన్యాసం చేశారు. ఒక్కరు కూడా పార్టీకి పని చేయడం లేదు. ఒక్క ఓటమితో ఇంత ఘోరమైన పరిస్థితిని చూస్తామని జగన్ కూడా అనుకోలేకపోతున్నారు. చాలా మంది నేతలు సజ్జల రామకృష్ణారెడ్డిని పక్కన పెట్టాలని కోరుకుంటున్నారు. ఆయన సైలెంట్ గా ఉంటున్నారు కానీ.. కొత్త స్ట్రాటజిస్టు పనుల్ని కూడా ఆయనే చేస్తున్నారన్న అసంతృప్తి కనిపిస్తోంది. చాలా మంది నేతలు మీడియా ముందు మాట్లాడేందుకు జంకుతున్నారు. వైసీపీ స్టైల్లో మాట్లాడితే.. ప్రభుత్వం ఊరుకోదు. గతంలో మాట్లాడిన వాటికి వడ్డీతో సహా చెల్లిస్తుంది. ఇక కేసుల భయంతో పరారీలో ఉన్న వారి సంగతి చెప్పాల్సిన పని లేదు. ఐదేళ్ల పాటు చెలరేగిన వైసీపీ ఇంత డ్రై అయిపోయిందేమిటా అని ఆ పార్టీ నేతలు కూడా అవాక్కవుతున్నారు. సంపాదన కోసం వచ్చారు కానీ ఎవరికీ పార్టీపై అభిమానం లేదని తేలిపోయిందని గుసగుసలాడుకుంటున్నారు.

# సైబర్ కేటుగాళ్ళు ఏ దేశాల నుండి ఆపరేట్ చేస్తున్నారో తెలుసా..? పోలీసుల దర్యాప్తులో నమ్మలేని నిజాలు



అమరావతి : ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఏ స్థాయిలో పెరిగిపోయాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోజురోజుకి టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ క్రైమ్ బాధితులతో పాటు సైబర్ క్రైమ్ నేరస్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతను టార్గెట్‌గా చేసుకుని కొంతమంది బడా మాఫియా గాళ్లు విదేశాల నుండి సైబర్ క్రైమ్ నేరాలను ఆపరేట్ చేస్తున్నారు. ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసుల దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన సలీముద్దీన్ అనే వ్యక్తి తనకు ఏదైనా ఉద్యోగం చూపించాల్సిందిగా తనకు తెలిసిన స్నేహితుడిని కోరాడు. ఆ స్నేహితుడు సల్మాన్ అనే వ్యక్తిని కాంటాక్ట్ అవమని చెప్పాడు. తనకు కొద్ది డబ్బు చెల్లిస్తే పాస్‌పోర్ట్‌తోపాటు విదేశాల్లో ఉద్యోగం చూసి పెడతానని సలీముద్దీన్‌ను నమ్మించాడు సల్మాన్. చెప్పిన విధంగానే డబ్బులు చెల్లించటంతో సల్మాన్ పాస్‌పోర్ట్‌ను అరేంజ్ చేశాడు. హైదరాబాద్ నుండి లావుస్ దేశానికి ఫ్లైట్ టికెట్ బుక్ చేశారు. అక్కడికి వెళ్ళగానే సల్మాన్‌ను కలిశాడు. అయితే అక్కడ వీరికి ఇచ్చిన ఉద్యోగం చూసి సలీముద్దీన్ అవాక్కయ్యాడు. భారత్‌లో జరుగుతున్న సైబర్ నేరాలకు ఇక్కడికి లింకు ఉన్నట్లు సలీమ్ గుర్తించాడు. తనలాగే ఎంతోమంది అమాయక భారతీయులను ఉద్యోగం పేరుతో ట్రాప్ చేసి ఇక్కడ వారిచేత సైబర్ నేరాలు చేయి స్తున్నారు. సైబర్ నేరాలు చేసేందుకు ఇతర దేశాల నుండి వచ్చే వారికి ఒక టూల్ కిట్ ను ఇస్తారు. ఈ టూల్ కిట్ ద్వారా సైబర్ నేరాలు చేయాలని వీరిపై ఒత్తిడి తెస్తున్నారు. ఇలా సైబర్ నేరాలు చేస్తే వచ్చిన నగదుతో వారికి జీతాలు ఇస్తామని మభ్యపెడుతున్నారు. ఒకవేళ తమకు ఈ ఉద్యోగం ఇష్టం లేదని తప్పుకోవాలని చూస్తే, వారిని బలవంతంగా హింసించి ఈ సైబర్ నేరాలు చేయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కొన్నిసార్లు కరెంట్ షాక్ ట్రీట్‌మెంట్ సైతం ఇచ్చారని బాధితుడు సలీముద్దీన్ చెప్పుకొచ్చాడు. తనలాగే హింసకు గురైన మరో బాధితుడిని కలిసిన సలీముద్దీన్ లావుస్ లో ఉన్న ఇండియన్ ఎంబసీ ద్వారా క్షేమంగా హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యాడు. తాను ఫేస్ చేసిన ఇబ్బందులను సైబర్ పోలీసులకు సలీముద్దీన్ వివరించాడు. ఇటీవలే కాంబోడియా దేశంలో ఇదే తరహాలో సైబర్ క్రైమ్ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసినట్లు గతంలోనే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు ప్రకటించారు. ఇప్పుడు అదే రీతిలో లావుస్ దేశంలో సైబర్ నేరస్తుల సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారని పోలీసులు వెల్లడించారు. వాటికి సంబంధించిన సమాచారం మొత్తాన్ని బాధితుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులకు వివరించాడు. దీంతో లావుస్ మాయగాళ్ల గుట్టురట్టు చేసేందుకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగం సిద్ధం చేశారు.

# మెట్రో రెండోదశ సమగ్రంగా.. ఐదు మార్గాల డీపీఆర్‌లు సిద్ధం



హైదరాబాద్ : మెట్రోరైలు రెండో దశకి సంబంధించి సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్)లు దాదాపుగా సిద్ధమయ్యాయి. 5 మార్గాల్లో కలిపి 78.6 కి.మీ.గా ప్రతిపాదించారు. 60కి పైగా స్టేషన్లు వస్తాయి. రూ.24,042 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ మార్గాలపై ఇప్పటికే పలు మార్లు సీఎం చేసిన సూచనల మేరకు రెండోదశ డీపీఆర్‌లు వేర్వేరుగా రూపుదిద్దుకున్నాయి. ఈ నెలాఖరు నాటికి ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. అనంతరం మంత్రిమండలిలో వీటికి ఆమోదం తెలిపి.. కేంద్రం అనుమతి కోసం పంపిస్తారు.

**కొత్త మార్గాలన్నీ కొనసాగింపే..**

రెండోదశలో ప్రతిపాదించిన మార్గాలన్నీ మొదటి దశలోని మూడు కారిడార్లకు కొనసాగింపుగా ఉన్నాయి. కారిడార్-3కి కొనసాగింపుగా నాగోల్ నుంచి ఎల్బీనగర్, మైలార్‌దేవుపల్లి, జల్‌పల్లి, శంషాబాద్ విమానాశ్రయంవరకు 33.1 కిలోమీటర్లను పొడిగించనున్నారు. ఇక్కడ 22 స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ కారిడార్‌నే మైలార్‌దేవ్‌పల్లినుంచి ఆరాంఘర్, రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీ సమీపంలో నిర్మించే కొత్త హైకోర్టు వరకు పొడిగించనున్నారు. దాదాపు 5 కి.మీ. ఈ మార్గంలో మూడు స్టేషన్లు రానున్నాయి. కారిడార్-3కి మరోవైపు రాయదుర్గం నుంచి కాజాగూడ, నానక్‌రాంగూడ, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, యూఎస్ కాన్సులేట్ మీదుగా కోకాపేట నియోపోలీసు వరకు 11.3 కి.మీ. వరకు విస్తరించనున్నారు. కారిడార్-1కి కొనసాగింపుగా ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 8 కి.మీ. మార్గం పొడిగించనున్నారు. కారిడార్-1కి రెండోవైపు పొడిగింపుగా మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 14 కి.మీ. పొడిగిస్తారు. చందానగర్ ప్రాంతంలో కొంతదూరం డబుల్‌డెక్‌ని ప్రతిపాదించారు. 10 స్టేషన్లు వస్తాయి. కారిడార్-2 ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ. పొడిగించనున్నారు. ఈ మార్గంలో ఆరు స్టేషన్లు రానున్నాయి.

**నాలుగో నగరంపై త్వరలో స్పష్టత**

విమానాశ్రయం నుంచి ఫ్యూచర్‌సిటీ 32కి.మీ. దూరం. ఒకవేళ ఐదు కారిడార్లతో పాటూ ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రో డీపీఆర్‌ను కూడా కలిపి సమర్పించాలని సర్కారు కోరితే మరింత సమయం పట్టే అవకాశముందని అధికార వర్గాలంటున్నాయి. ఈ రెండు కలిపితే 110 కి.మీ. అవుతుంది. త్వరగా కేంద్రానికి రెండోదశ డీపీఆర్‌లు చేరాలంటే ఫ్యూచర్‌సిటీని మినహాయించాల్సి ఉంటుంది. త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముందని అధికారులు అంటున్నారు.

# వైసీపీ ట్రబుల్ షూటర్ విడదల రజనీ



అమరావతి : ప్రతి పార్టీకి ఓ ట్రబుల్ షూటర్ ఉంటారు. పార్టీలో పరిస్థితుల్ని చక్కదిద్దడానికి ఆ ట్రబుల్ షూటర్ చేసే ప్రయత్నాలు పార్టీని చాలా వరకూ గాడిలో పెడతాయి. వైసీపీలో ఇప్పుడా ట్రబుల్ షూటర్ పదవి మాజీ మంత్రి విడదల రజనీకి వచ్చింది. ఎవరు అసంతృప్తికి గురైనా చర్చల కోసం వైసీపీ పెద్దలు విడదల రజనీని పంపుతున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జగన్ రెడ్డి బంధువు. ఆయన పార్టీ మారిపోతారని ప్రచారం జరిగింది. జగన్ తో కూడా సమావేశం అయ్యారు. ఆ తర్వాత అ ప్రచారం తగ్గకపోగా.. మరింత పెరిగింది. హైదరాబాద్ లో అనుచరులతో బాలినేని శ్రీనివాసరెడ్డి సమావేశం అయ్యారని తెలియగానే పార్టీ తరపున విడదల రజనీ చర్చలకు వచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి తో చర్చలు జరిపారు. ఇంట్లో నుంచి బయటకు వస్తున్న సమయంలో మీడియా ప్రతినిధి ఆమె ను ప్రశ్నిస్తే ఏం సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. ఇక ముందు విడదల రజనీ వైసీపీలో ఈ ట్రబుల్ షూటర్ గా కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. బంధువైన బాలినేని జగన్ నచ్చ చెబితే వినకపోతే%% విడదల రజనీ చెబితే వింటారా అన్న డౌట్ ఎవరికైనా రావొచ్చు.. చెప్పే పద్దతిలో చెబితే వింటారు. అందుకే ట్రబుల్ షూటర్ అంటారని అనుకోవచ్చు. రజనీకి ఇలాంటి తెలివితేటలు ఉన్నాయని గుర్తించి జగన్ కీలక బాధ్యతలు ఇచ్చారని అంటున్నారు.

# You might not have seen this picture of PM Modi, connection with Rahul's US visit!



A photo of Narendra Modi from 1993 is going viral, which was taken before he held any public office.Rahul Gandhi US Visit: Rahul Gandhi recently went on a visit to America.There, his views on various issues like Indian democracy, reservation, elections, China created controversy. BJP alleged that Rahul Gandhi presents a wrong picture of India to the world through such visits. In contrast, an old picture of PM Narendra Modi is going viral on social media. In fact, through this picture, Rahul Gandhi and Narendra Modi's foreign visits are being compared. Along with this, the narrative of their methods and attitudes in such visits is also being presented. Actually, this picture of PM Modi from 1993 emphasizes 'Indianness' which presents a different picture from Rahul Gandhi's actions abroad.Narendra Modi 1993 Photo:A 1993 photo of Prime Minister Narendra Modi is going viral on social media platform X which was taken before he held any public office. This picture shows his deep patriotism and true commitment to 'Indianness'. In the picture, a young Narendra Modi can be seen addressing the people from a stage in a foreign country. What adds depth to this picture is that there is a small picture prominently displayed on the stage. This picture shows Vasudev secretly carrying the newborn Lord Krishna across the Yamuna river in a basket.Apart from this, a large 'Om' symbol is visible along with the picture of Lord Krishna. The 'Om' symbol, widely recognized as a sacred sound, syllable, mantra and invocation in Hinduism, has further enriched the significance of the scene.The reason this picture of Prime Minister Modi is going viral on social media is that it is completely different from the recent appearance of Congress leader Rahul Gandhi on foreign soil, where he has been accused of diminishing the dignity of India. The comments made by Rahul Gandhi during his US visit are being severely criticized. The BJP has accused him of trying to reduce India's reputation on the global stage.The Modi Archive (which traces the life journey of PM Narendra Modi through archival photographs, videos, audio recordings, letters, newspaper clips and similar materials) posted the photo on X with the comment, "While Rahul baba is busy maligning India and Indianness, here is our NM - always carrying India in his soul and proudly displaying Indianness. He carries it with him (literally! Just look at his left). The spirit of India and the pride of Indianness are with him, in India and abroad. [Photo: 1993]"Modi Archive has shared this photo to emphasize the Prime Minister's genuine belief in and promotion of Indianness. Observers believe that Prime Minister Modi has instilled a deep sense of national pride in people both in India and abroad. This pride inspires them to stand up for their country, no matter where they are. As a result, the Indian diaspora often comes in large numbers to welcome Prime Minister Modi and show their love and respect for him during his visits to foreign countries.

# BJP Attacks AAP For Bursting Firecrackers On Kejriwal's Release Despite Ban

New Delhi: Bharatiya Janata Party (BJP) lashed out at Aam Aadmi Party (AAP) workers for busting firecrackers on Chief Minister Arvind Kejriwal's release from Tihar jail.BJP leaders highlighted that the firecracker ban announced by AAP minister Gopal Rai was defied when AAP workers and supporters burst crackers to celebrate CM's release after 155 days.Delhi BJP Spokesperson Praveen Shankar Kapoor has condemned the shameless violation of ban on crackers in Delhi imposed by Aam Aadmi Party workers celebrating the release of liquor scam accused Arvind Kejriwal.Shankar today attacked said, "If Hindu festival crackers are banned citing pollution then do the crackers burnt by AAP workers send out oxygen & nitrogen in the atmosphere."He said that Kejriwal Government Minister Gopal Rai just 4 days ago imposed ban on crackers burning during Dushera, Kali Puja and Diwali citing that it increases pollution but today hundreds of AAP workers shamelessly burnt crackers outside CM Kejriwal's house, Party office & outside Tihar Jail."If Hindu festival crackers are banned citing pollution then do the crackers burnt by AAP workers send out oxygen and nitrogen in the atmosphere," he said. He challenged Minister Gopal Rai to see several videos in social media, identify those who burnt crackers at CM House and order their arrest for violation of crackers ban.

**Complete Cracker Ban In Delhi**

On September 10, the Delhi government has announced a complete ban on all types of firecrackers until January 1, 2024, in an effort to curb air pollution. This ban includes the production, sale, and use of all firecrackers, including green ones, in the capital. The announcement came from Gopal Rai, the state environment minister, who highlighted that air pollution spikes in Delhi during winter and fireworks add to the problem.Rai stated, "Like last year, we are imposing a complete ban on the production, storage, sale, and use of all types of firecrackers. The online delivery or sale of any kind of firecrackers is also completely banned."BJP MP from Chandni



Chowk Praveen Khandelwal also objected to the same and said, "Arvind Kejriwal's government has banned firecrackers in Delhi and sellers are suffering but on the other hand AAP workers are bursting firecrackers outside Kejriwal's house. Where is the ban? Is the ban only for common people?"Notably, hundreds of AAP workers and supporters gathered outside Tihar jail on Friday evening to welcome Delhi Chief Minister Arvind Kejriwal who walked out of jail after the Supreme Court granted him bail in Delhi excise policy scam case after 155 days.Workers belonging to the Aam Aadmi Party were seen bursting firecrackers outside CM Arvind Kejriwal's residence.

# Haven't slept for nights too: Mamata Banerjee visits protesting doctors

West Bengal Chief Minister Mamata Banerjee on Saturday made a surprise visit to the site outside Swasthya Bhawan in Kolkata's Salt Lake and spoke to junior doctors, who had been protesting after the rape and murder of a trainee doctor in Kolkata's RG Kar Medical Centre and Hospital.The surprise visit by Banerjee came two days after she waited for two hours at the state secretariat, Nabanna, for a meeting with theagitating doctors to resolve the impasse over the RG Kar rape-murder case.Addressing the protesting doctors amid the chants of 'we want justice', Mamata Banerjee said, "I came to meet you as your 'didi' not



as chief minister.My post is not big. People's posts are big. I haven't slept last night as you all have protested in this heavy rain.I am here to tell you that please don't do this. I am promising you that we will fulfil your demands. I want justice for the trainee doctor."Banerjee also announced that patient welfare committees of all state-run hospitals were dissolved with immediate effect."This is my last attempt to resolve the crisis," Banerjee said.After the chief minister left the site, the agitating doctors said they were not ready to compromise on their demands till discussions were held.The doctors have been camping outside Swasthya Bhawan, the headquarters of the state Health Department, since Tuesday with a host of demands, including better security at state-run hospitals and the removal of top officials over the rape and murder of the doctor at the RG Kar Medical College and Hospital.

# After Jaishankar's '75%' remark, China disengages troops from four areas in Ladakh

The Chinese foreign ministry said on Friday (Sept 13) that the country's military troops had disengaged at four places in Eastern Ladakh, including the Galwan Valley.This statement comes a day after Indian National Security Adviser (NSA) Ajit Doval and Chinese Foreign Minister Wang Yi held talks on the sidelines of a meeting of the BRICS high-ranking officials responsible for security matters in St Petersburg in Russia.Ex-India Army chief Naravane says 2020 Galwan clashes with China were 'not a bad thing'The Chinese foreign ministry said on Friday that New Delhi and Beijing agreed during their meeting in Russia to work together to create conditions for the improvement of bilateral relations.

**'Situation along border is stable'**

On being asked whether the two countries were close to a breakthrough to revive the bilateral ties frozen for over four years due to the military standoff in Eastern Ladakh, Foreign Ministry spokesperson Mao Ning told reporters on Friday that the two militaries realised disengagement in four areas and the situation along the border is stable."In recent years, front-line armies of the two countries have realised disengagement in four areas in the Western sector of the China-India border, including the Galwan Valley. The China-India border situation is generally stable and under control," Mao added.

**'75% of disengagement problems with China sorted out'**

Mao's remarks came a day after Indian Foreign Minister S Jaishankar said that roughly 75% of the "disengagement problems" with China had been sorted out but the bigger issue was the increasing militarisation of the frontier.The Indian and Chinese militaries have been locked in a standoff since May 2020 and a full resolution of the border row has not yet been achieved though the two sides have disengaged from many friction points."We did not have an easy relationship in the past. What



happened in 2020 was in violation of multiple agreements, the Chinese moved a large number of troops to the Line of Actual Control. We, in response, moved our troops up.. Some progress on border talks with China. 75 per cent of disengagement problems are sorted out. We still have some things to do," Jaishankar said during his conversation with Ambassador Jean-David Levitte at the Geneva Centre for Security Policy."If there is a solution to disengagement and there is a return to peace and tranquillity, we can look at other possibilities. That is the immediate issue," he added.




రాయల్ సినిమా

# చీరలో మీనాక్షి.. ఆ అంధమేంటి బాబోయ్

ఇటీవల కాలంలో టాలీవుడ్‌లో బాగా ట్రెండ్ అవుతున్న నటి మెనాక్షి చౌదరి మరోసారి తన అందంతో సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈ సారి ఆమె వైలెట్ కలర్ చీరలో తన అందాన్ని, నవ్వును ప్రదర్శిస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఆమె చీరలో ఉన్న క్లాసిక్ లుక్ అభిమానులను అద్భుతంగా ఆకర్షిస్తోంది. ఈ ఫోటో షూట్‌కి సంబంధించిన ఫోటోలు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది.అందం, ప్రతిభ కలబోసుకున్న టాలీవుడ్ నటి మీనాక్షి చౌదరి, ప్రస్తుతం యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన మీనాక్షి, "ఇచ్చట వాహనములు నిలుపరాదు"తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, "ఖిలాడి", "హిట్ 2" వంటి చిత్రాలతో తన ప్రతిభను నిరూపించుకుంది. తెలుగులో ఈ బ్యూటీకి ప్రత్యేకమైన ఇమేజ్ ఏర్పడింది. రాబోయే రోజుల్లో మరింత క్రేజీ ప్రాజెక్టుల్లో నటించనుంది.ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న సినిమాల లైనప్ చూస్తే, "మెకానిక్ రాకీ," "విశ్వంభర," "లక్కీ భాస్కర్," మరియు "మట్కా" వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇందులో ఏదైనా ప్రాజెక్ట్ హిట్ అయితే, ఆమె స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరిపోతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. మీనాక్షి చౌదరి కేవలం టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీలలోనూ తన సత్తా చాటాలని చూస్తోంది.ఇటీవల విజయ్ హీరోగా నటించిన GOAT సినిమాలో స్పెషల్ పాత్రలో నటించింది. ఈ ప్రాజెక్ట్ భారీగా సక్సెస్ కాలేదు కానీ ఆమెకి కొత్త అవకాశాలు వస్తున్నాయి. అదేవిధంగా, మీనాక్షి ఫ్యాషన్ సెన్స్ కూడా ప్రత్యేకంగా ఉంటుందనే చెప్పాలి. ఇక ఆమె అందాన్ని పొగుడుతూ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. ఇటీవల కాలంలో అమ్మడు ఇలా తన అందంతో భారీగా ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది.

# బాలయ్య 109 బిగ్గెస్ట్ అప్‌డేట్



నందమూరి బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో సూపర్ హిట్స్ ను దక్కించుకున్నాడు. వరుస హిట్స్ తో హ్యాట్రిక్ కొట్టిన బాలయ్య ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని ఫ్యాన్స్ అంతా చాలా నమ్మకంగా కనిపిస్తున్నారు. బాబీ గత చిత్రం వాల్తేరు వీరయ్య భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అందుకే బాలయ్య 109 సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అంచనాలకు తగ్గట్లుగా బాబీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని బాలయ్య సినిమాను రూపొందిస్తున్నాడు. బాలకృష్ణ మొన్నటి ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన విషయం తెల్సిందే. ఆ ఎన్నికల ముందే షూటింగ్ పూర్తి చేయాలని భావించినా కూడా రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల బాలయ్య డేట్లు ఇవ్వలేదు. ఎన్నికలు పూర్తి అయిన వెంటనే బాలకృష్ణ షూటింగ్ లో పాల్గొంటాడని అంతా భావించినా అది సాధ్యం కాలేదు. అన్ని అనుకున్నట్లుగా జరిగి ఉంటే సినిమా ను ఈ దసరాకు విడుదల చేయాల్సి ఉంది. కానీ షూటింగ్ ఆలస్యం అవ్వడం వల్ల వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు డిసెంబర్ లో బాలయ్య 109 రాబోతుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో బిగ్ అప్‌డేట్ వస్తోంది. 2025 సంక్రాంతికి బాలకృష్ణ 109వ సినిమా రాబోతుంది. చిరంజీవి విశ్వంభర తో పాటు పలు సినిమాలు సంక్రాంతికి ఫిక్స్ అయ్యాయి. అయితే అందులో రవితేజ సినిమా వచ్చే పరిస్థితి లేదు. షూటింగ్ పూర్తి కాక పోవడంతో పాటు, ఇటీవల రవితేజ కు యాక్సిడెంట్ అయింది. ఆయన కోలుకుని షూటింగ్ కు హాజరు అవ్వడానికి కనీసం మూడు నెలల సమయం పడుతుంది. కనుక సంక్రాంతికి ఆయన సినిమా వచ్చే అవకాశాలు దాదాపు అసాధ్యం. అందుకే బాలయ్య 109వ సినిమా తో రవితేజ సినిమా ప్లేస్ ని భర్తీ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 2023 సంక్రాంతికి చిరంజీవి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ వీర సింహా రెడ్డి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. 2025 సంక్రాంతికి మరోసారి చిరంజీవి, బాలయ్య లు పోటీ పడబోతున్నారు. వీరితో పాటు వెంకటేష్ కూడా అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ముగ్గురు హీరోల సినిమాలు సంక్రాంతికి రెడీ అవుతున్నాయి. ఈ మూడు మాత్రమే కాకుండా తమిళ్ స్టార్ హీరో అజిత్ నటిస్తున్న సినిమా కూడా సంక్రాంతికి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# మంచు గుహాల్లో సీతమ్మ బెడ్ రూమ్ సీన్సా?



మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ కెరీర్ ఇప్పుడు జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇంకా చెప్పాలంటే టాలీవుడ్ ని మించి బాలీవుడ్ లో రెట్టించిన పారితోషికంతో అవకాశాలు ఒడిసి పట్టుకుంటుంది. ఇప్పటికే పూజా మేరీజాన్ షూటింగ్ పూర్తి చేసింది. అలాగే -హైజవానీ హై తో ఇష్క్ హెూనా హై అనే మరో సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. ఈ సినిమాలతో పాటు కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మిస్తున్న చిత్రంలోనే మృణాల్ అవకాశం అందుకుంది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది హీరోగా నటిస్తున్నారు. రవి ఉద్యవార్ తెరకెక్కిస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ ఎంటర్ టైనర్. ఆషీకీ -2 తరహాలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. మ్యూజికల్ లవ్ స్టోరీగా హైలైట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా తుమ్ హీ హెూ అనే టైటిల్ ఖరారు చేసారు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తయింది. ఇప్పటికే సిద్దాంత్-మృణాల్ మధ్య రొమాంటిక్ సన్నివే శాలు చిత్రీకరించారు. త్వరలో ఉత్తరాఖాండ్ లో మరో షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో ఏకంగా బెడ్ రూమ్ సన్నివేశాలే హైలైట్ చేస్తున్నారుట. ఉత్తరాఖాండ్ మంచు గుహల్లో హీరో-హీరోయిన్ మధ్య కొన్ని బెడ్ రూమ్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. మంచు గుహలో మంచుతో తయారు చేసిన మంచంపైనే ఈ సన్నివేశాలు ఎంతో అందంగా చిత్రీకరణ ప్లాన్ చేస్తున్నారుట. షూటింగ్ సమయంలో మంచు వేగంగా కరగకుండా ప్రత్యేకంగా కొన్ని రకాల రసాయనాల్ని విదేశాల నుంచి దిగుమతి చేసారుట. ఆ లొకేషన్ ని ఎంతో అందంగా అలంకరిం చాలన్నది యూనిట్ ప్లాన్ గా తెలుస్తోంది. ఇవి ఎంతో రియలిస్టిక్ గానూ ఉంటాయని తెలుస్తోంది. ఎలాంటి సన్నివేశాల్లోనైనా మృణాల్ జీవిస్తుంది. ఆమె పూర్తిగా దర్శకుల హీరోయిన్ గా మారిపోతుంది.

# రాజాసాబ్ హిట్ గ్యారెంటీ.. స్త్రీ సాక్ష్యం



ప్రస్తుతం హర్రర్ కామెడీ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. అన్ని భాషల నుంచి క్రమం తప్పకుండా వరుసగా హర్రర్ కామెడీ సినిమాలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన పలు హర్రర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కొన్ని మాత్రం నిరాశ పరిచాయి. బాలీవుడ్ లో విడుదలైన 'స్త్రీ 2' ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వంద కోట్లు వసూళ్లు అయితే గొప్ప విషయం అనుకుంటే స్త్రీ 2 ఏకంగా రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. బాహుబలి 1 రికార్డ్ లతో పాటు పలు రికార్డులను స్త్రీ 2 సినిమా బ్రేక్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది.స్త్రీ 2 సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో త్వరలోనే రాబోతున్న ప్రభాస్, మారుతిల 'రాజా సాబ్' కూడా ఘన విజయం సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దర్శకుడు మారుతి రాజాసాబ్ సినిమాను హర్రర్ కామెడీ కాన్సెప్ట్ తో రూపొందిస్తున్నాడు. ఆయనకు సినిమాపై చాలా నమ్మకం ఉంది. తప్పకుండా ప్రభాస్ అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో రాజాసాబ్ కి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పైగా ప్రభాస్ గత చిత్రాలు సలార్, కల్కి లు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాలుగా నిలిచిన విషయం తెల్సిందే.ప్రభాస్ ను ఇన్ని రోజులు వరుసగా యాక్షన్ సినిమాల్లోనే చూస్తున్న ప్రేక్షకులకు కాస్త మార్పు అన్నట్లుగా హర్రర్ సినిమాలో అదీ కామెడీ టచ్ ఉండే సబ్జెక్ట్ లో చూడబోతున్నందుకు చాలా ఆసక్తిగా ఉన్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న రాజాసాబ్ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2025 ఏప్రిల్ 10న రాజాసాబ్ ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆకట్టుకునే మంచి కాన్సెప్ట్ తో సినిమా రూపొందుతోంది. ఈ ఏడాది చివరి వరకు షూటింగ్ పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.హర్రర్ కామెడీ సినిమాల ట్రెండ్ నడుస్తున్న ఈ సమయంలో రాజాసాబ్ గట్టి హిట్ కొట్టడం ఖాయం అంటూ స్త్రీ 2 వసూళ్లు ప్రత్యక్ష సాక్ష్యం గా నిలుస్తున్నాయి. ప్రభాస్ హర్రర్ సినిమాలో చేస్తే ఎలా ఉంటుందో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పైగా రాజా సాబ్ లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటించడంతో పాటు హీరోయిన్స్ గా మాళవిక మోహన్ నటిస్తోంది. మరో ఇద్దరు హీరోయిన్స్ కూడా ఈ సినిమాలో ప్రభాస్ కి జోడీగా నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇటీవల విడుదలైన టీజర్ కి మంచి స్పందన వచ్చింది. సినిమా హైప్ క్రియేట్ చేసేలా ముందు ముందు హర్రర్ ఎలిమెంట్స్ తో టీజర్, ట్రైలర్ ఉండే అవకాశాలు ఉన్నాయి.

# దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్.. గెస్ట్ ఎవరంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాన్ ఇండియా మూవీ దేవర సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ఈ సినిమాపై కొంత అంచనాలు నెలకొని ఉన్నాయి. ఎన్టీఆర్ కెరియర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ దేవర సినిమాకి వస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సినిమా నుంచి ఇప్పటి వరకు వచ్చిన సాంగ్స్, ట్రైలర్ ఓ వర్గం ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యాయి. ఈ సాంగ్స్ ట్రైలర్ పై కొంత నెగిటివ్ వైబ్ క్రియేట్ అయిన ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేశాయి.దీనిని బట్టి దేవర మూవీ కోసం దేశవ్యాప్తంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతగా ఎదురుచూస్తున్నారో అర్థమవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో ఎన్టీఆర్ ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ముంబైలో కరణ్ జోహార్, అలియా భట్ తో కలిసి ఇంటర్వ్యూలలో తారక్ పాల్గొన్నారు. ముంబైలో మరిన్ని ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తెలుగు ప్రేక్షకుల కోసం కూడా కొన్ని ప్రమోషన్ ఆక్టివిటీస్ షురూ చేశారు. హీరోలతో స్పెషల్ ఇంటర్వ్యూలు కూడా ప్లానింగ్ లో ఉన్నాయి.సిద్దు జొన్నలగడ్డ, విశ్వక్ సేన్ తో ఎన్టీఆర్ ఇంటర్వ్యూ ఉండబోతుంది. ఇక దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సెప్టెంబర్ 21 లేదా 22 తేదీలలో నిర్వహించే ఛాన్స్ ఉందనే ప్రచారం నడుస్తోంది. సెప్టెంబర్ 22 ఆల్ మోస్ట్ కన్ఫామ్ అయ్యే అవకాశం ఉందంట. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి గెస్ట్ గా సూపర్ స్టార్ మహేష్ బాబును పిలవాలని మేకర్స్ అనుకుంటున్నారు.ఎన్టీఆర్ తో మహేష్ కు మంచి అనుబంధం ఉంది. అలాగే కొరటాల శివ మహేష్ కు రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఖచ్చితంగా మహేష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వస్తాడని అంచనా వేస్తున్నారు. అయితే మహేష్ టీమ్ నుంచి అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. అసలే రాజమౌళి మహేష్ ను ఎక్కడికి పంపడం లేదని టాక్. మరి తారక్ ఓ మాట చెబితే వదులుతారో లేదో చూడాలి.అలాగే అల్లు అర్జున్ ఎన్టీఆర్ కాంబినేషన్ లో ఒక ఇంటర్వ్యూ కూడా ప్లాన్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. దేవర ప్రమోషన్స్ లో బన్నీ భాగం కావడం అయితే గ్యారెంటీ అని ఇండస్ట్రీ వర్గాలలో మాట్లాడుకుంటున్నారు. ఇక మహేష్ బాబు సైతం ఈవెంట్ కి వస్తే మాత్రం కచ్చితంగా అది స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. మహేష్ క్రేజ్ దేవర సినిమాకి కూడా ఎంతో కొంత పాజిటివ్ వైబ్ తీసుకువస్తుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. అలాగే తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో కూడా దేవర సినిమా ప్రమోషన్స్ లో స్టార్ హీరోలని భాగం చేసే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది.ముఖ్యంగా కన్నడ ప్రమోషన్స్ లో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో రిషబ్ శెట్టి పాల్గొనవచ్చని అనుకుంటున్నారు. కర్ణాటకలో ఎన్టీఆర్ కి విపరీతమైన ప్రజాధరణం ఉంది. అది దేవర సినిమా కలెక్షన్స్ విషయంలో ఖచ్చితంగా కనిపిస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఓవరాల్ గా ఈ సినిమా ప్రమోషన్ స్ట్రాటజీస్ తో ఆయా భాషలలో మరింత మందికి చిత్రం చేరువ అవుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

రాయల్ స్పోర్ట్స్

# కోహ్లీ 50వ సెంచరీ.. ఎవరి బౌలింగ్‌లో చేశాడో గంభీర్ ఠక్కున చెప్పేశాడు: చావ్లా



ఐపీఎల్‌లో గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు గంభీర్ భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు.స్టార్ క్రికెటర్ విరాట్‌తో అతడి సంబంధాలు ఎలా ఉంటాయనేది అందరిలోనూ ఆసక్తి కలిగింది. కానీ, దేశం కోసం ఆడేటప్పుడు తాము ఒకటేనని నిరూపించారు. ఇద్దరూ భారత్ విజయం కోసం పరితపించే వ్యక్తులే. ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ తమ జట్టు గెలుపు కోసం చివరివరకూ పోరాడేతత్వం వారి సొంతం. అందుకే, అప్పుడు ఆ వివాదం రేగిందనేది అందరి నోటా వచ్చే సమాధానం. కోహ్లీతో తనకు ఎలాంటి విభేదాలు లేవని గంభీర్ చెప్పకనే చెప్పిన ఓ సంఘటనను టీమ్‌ఇండియా వెటరన్ క్రికెటర్ పీయూశ్ చావ్లా ఓ కార్యక్రమంలో వెల్లడించాడు. భారత జట్టు క్రికెటర్లకు సంబంధించిన ప్రతి అంశంపైనా గంభీర్‌కు పట్టు ఉంటుందని వెల్లడించాడు."నేను, గంభీర్ కలిసి ఏదో షో చేస్తున్నాం. అక్కడ ఓ యాంకర్ 'విరాట్ కోహ్లీ 50వ సెంచరీ ఎప్పుడు చేశాడు? ఎవరి బౌలింగ్‌లో సింగిల్ తీశాడు?' అని ప్రశ్న అడిగారు. దానికి నేను సమాధానం ఇవ్వలేకపోయా. కానీ, గంభీర్ మాత్రం వెంటనే స్పందించాడు. ఏ మ్యాచ్‌లో చేశాడో కూడా చెప్పాడు. ఆ జవాబు చూశాక.. తమ మధ్య అసలేం జరగలేదని గౌతీ చెప్పకనే చెప్పినట్లు అనిపించింది. గంభీర్ చాలా క్లాస్. ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యక్తుల్లో అతడొకరు" అని చావ్లా వ్యాఖ్యానించాడు.

**అందుకే గౌతీ బెస్ట్..**

గంభీర్‌లో ఏ లక్షణం బెస్ట్ అని మీరు అడగొచ్చు. ఏ విషయంలోనైనా స్ఫూర్తి నింపుతాడు. పూర్తి స్వేచ్ఛ ఇస్తాడు. మద్దతుగా నిలుస్తాడు. నీ దగ్గర అద్భుతమైన టాలెంట్ ఉందనుకోండి. ఐపీఎల్ సీజన్‌లో 14 మ్యాచుల్లోనూ రాణించలేకపోయినా ఏం అనడు. ఫామ్‌లోకి వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాడు. అతడి నాయకత్వంలో నాలుగైదేళ్లు కలిసి ఆడా. భారత్, ఇండియా-ఎ తరఫున కలిసి ఆడాం. మైదానంలో కనిపించేంత దూకుడు బయట అసలు ఉండదు. చాలా కామ్‌గా ఉంటాడు. అతడితో మాట్లాడేటప్పుడు చాలా సరదాగా ఉంటుంది. అందుకే, నాకు తెలిసినవారిలో గౌతీభాయ్ మంచి వ్యక్తుల్లో ఒకడని గట్టిగా చెప్పగలను" అని చావ్లా వెల్లడించాడు.

# ధోనీలోనూ కట్టలు తెగిన ఆగ్రహం.. వాటర్ బాటిల్‌ను బలంగా తన్నేశాడు: బద్రీనాథ్



'కెప్టెన్ కూల్' ఎంఎస్ ధోనీ మైదానంలో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు. క్లిష్టపరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటాడని మనకు తెలుసు.మ్యాచ్ సమయంలో సహచర ఆటగాళ్లపై కోప్పడిన సందర్భాలూ చాలా తక్కువనే చెప్పాలి. కానీ, ధోనీ ఆగ్రహం కట్టలు తెగినట్లు తాను ప్రత్యక్షంగా చూసినట్లు చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు బద్రీనాథ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. భారత్‌కు టీ20, వన్డే ప్రపంచ కప్‌లతోపాటు ఛాంపియన్స్ ట్రోఫీని సాధించి పెట్టిన కెప్టెన్‌గా ధోనీ చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఐపీఎల్‌లోనూ సీఎస్కేకు ఐదు టైటిళ్లు అందించాడు. గత సీజన్‌లో కెప్టెన్సీకి వీడ్కోలు పలికిన ధోనీ.. వచ్చే ఎడిషన్‌లో ఆడటంపై అందరిలోనూ అయోమయం నెలకొంది. ఈ క్రమంలో ధోనీ కోపం గురించి బద్రీనాథ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి."ధోనీ కూడా సాధారణ మనిషే. అతడూ అప్పుడప్పుడు తన సంయమనాన్ని కోల్పోతూ ఉంటాడు. కానీ, ఫీల్డ్‌లో తన ఆగ్రహాన్ని వ్యక్తంచేయడం చాలా అరుదు. కోపం ప్రదర్శించడం వల్ల నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నట్లు ప్రత్యర్థులు భావించకూడదనేది ధోనీ భావన. కానీ, ఓ ఐపీఎల్ సీజన్‌లో మాత్రం ధోనీ ఆగ్రహాన్ని ప్రత్యక్షంగా చూశా. అది డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగింది. చెన్నై వేదికగా ఆర్‌సీబీతో మ్యాచ్ అనుకుంటా. 110 పరుగుల లక్ష్య ఛేదనకు దిగినప్పుడు స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోయి... మ్యాచ్‌లో ఓడిపోయాం. అనిల్ కుంబ్లే బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు ప్రయత్నించి ఎల్బీగా పెవిలియన్‌కు చేరా. డ్రెస్సింగ్ రూమ్ పక్కనే నుంచొని ఉన్నా. అప్పుడు ధోనీ వస్తున్నాడు. అక్కడ ఓ చిన్న వాటర్ బాటిల్ ఉంది. తీవ్ర ఆగ్రహంతో దానిని బలంగా తన్నేశాడు. ఆ సమయంలో కనీసం అతడి కళ్లల్లోకి చూసేందుకూ ప్రయత్నించలేదు" అని బద్రీనాథ్ వెల్లడించాడు. బీసీసీఐ కొత్తగా తీసుకొస్తుందని భావిస్తున్న ఓ రూల్‌తో ధోనీ వచ్చే ఏడాది సీఎస్కే తరఫున బరిలోకి దిగుతాడని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నమాట. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఐదేళ్లు అంతకంటే ఎక్కువ సమయం దాటిన క్రికెటర్లను 'అన్‌క్యాప్‌డ్' ప్లేయర్‌గా తీసుకొనే వెసులుబాటును ఫ్రాంఛైజీలకు బీసీసీఐ కల్పించనుందని వార్తలు వస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు 2020లో ఎంఎస్‌డీ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com